శ్రీ దత్తస్వామి విరచిత

# భక్తిగంగ
## (రెండవ భాగము)



తమ కుమారుడైన

**చి॥ వీణ దత్త, చి॥ల॥సౌ॥ వేంకట లక్ష్మీ చైతన్య ల**

వివాహ శుభసందర్భముగా –

**శ్రీ దశిక శ్రీ కృష్ణ సూర్య నారాయణమూర్తి, శ్రీమతి నాగలక్ష్మి** దంపతులచే

దత్తసేవలో ముద్రితము.

**For knowledge of Shri Datta Swami please visit**

**http:// www.universal-spirituality.org**

© 2021. Copy rights reserved

*ప్రతులకు*

**ఫణికుమార్** – 9000179292, **సూర్యనారాయణ** – 9969818893,

**డా॥ నిఖిల్** – 9944119159,శ్రీకృష్ణసూర్యనారాయణమూర్తి–9866240817

డోర్ నెం. 23–11–1/2, సత్యనారాయణపురం, **విజయవాడ–520 011**

**Rs. 50-00**

# కవి పరిచయం

శ్రీ దత్తస్వామి (శ్రీ జన్నాభట్ల వేణుగోపాలకృష్ణమూర్తి గారు) తమ 16 సంవత్సరాల వయస్సులోనే సంస్కృతములో 100 గ్రంథములకు పైగా ఆధ్యాత్మికములో, శంకర–రామానుజ–మధ్వ మతత్రయ సమన్వయమును చేస్తూ రచించినారు. వీరు 19 సంవత్సరాల వయస్సులో కెమిస్ట్రీలో పి. హెచ్. డి. ని పొంది ప్రొఫెసరుగా పనిచేసినారు. వీరి వేదాంత ఉపన్యాసములు ఆంగ్లములో 32 సంపుటములలో ముద్రణ కొరకు ఉన్నవి. వీరి సంస్కృత గ్రంథములు కొన్ని తెలుగు అనువాదములో ఇప్పటికే ముద్రించ బడినవి. (**శ్రీ దత్త గురు భగవద్గీత, శ్రీ దత్తోపనిషత్తులు, శ్రీ కృష్ణ భాగవతమ్, దత్తాత్రేయమ్**...మొదలగునవి) వీరు లోకదృష్టిలో శ్రీ దత్తాత్రేయస్వామి ఉపాసకులు. వీరి ఆత్మీయ భక్తుల దృష్టిలో సాక్షాత్ శ్రీ దత్తాత్రేయ స్వరూపులు.

**దశిక శ్రీ కృష్ణ సూర్యనారాయణ మూర్తి** (అజయ్),

**శిష్లా ఫణికుమార్**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | దత్తస్వామి దివ్యవాణి | 5 |
| 1. | నరావతారము | 7 |
| 2. | శ్రీ వేణుగోపాల కృష్ణాయ వందనమ్ | 7 |
| 3. | వేదాంతము | 10 |
| 4. | శ్రీదత్తదేవుని పిచ్చి ప్రేమ | 11 |
| 5. | సాధ్యము కానిది లేదు | 12 |
| 6. | ఋణము తీర్చజాలనయ్యా | 13 |
| 7. | దత్త మాయను దాటగ లేరు | 13 |
| 8. | శ్రీమహాలక్ష్మి స్తోత్రము | 14 |
| 9. | నరుల కోసమే నారాయణుడు | 14 |
| 10. | వెంకటేశ్వర పాహిమాం | 15 |
| 11. | తిరుపతి పోనేల? | 16 |
| 12. | చిలుకూరు శ్రీ దత్త వేంకటేశ్వరుడు | 16 |
| 13. | శ్రీకృష్ణావతార జ్ఞాపకాలు | 17 |
| 14. | కామేశ్వరి స్తుతి | 18 |
| 15. | కాలభైరవ స్తుతి | 19 |
| 16. | కాలభైరవ స్వామీ | 19 |
| 17. | కామయే కాలాగ్ని శమనం | 20 |
| 18. | తండ్రీ కాలభైరవా | 20 |
| 19. | కాలభైరవ స్వామీ - కదలి రావా ఏమి? | 20 |
| 20. | భైరవాయతే-కాలభైరవాయతే | 21 |
| 21. | గురు దత్త పాహిమామ్ | 21 |
| 22. | అమృత వాక్యములు | 22 |
| 23. | నిలబెట్టినావు | 22 |
| 24. | తక్కువేమి మనకు | 23 |
| 25. | శ్రీ బ్రహ్మాస్త్ర స్తోత్రము | 24 |
| 26. | శ్రీమన్నారాయణ సుదర్శన స్తోత్రము | 24 |
| 27. | శ్రీత్రిశూల మహాస్తోత్రం | 25 |
| 28. | శ్రీకాలభైరవ కాలదండ స్తోత్రం | 25 |
| 29. | శ్రీకల్కిదేవం నమామ్యహం | 25 |
| 30. | శ్రీదత్తాత్రేయం నమామ్యహమ్ | 26 |
| 31. | నమో నమో గురు దత్తాయ | 26 |
| 32. | వేదనాయక దత్త పాదమాశ్రయే | 27 |

| | | |
|---|---|---|
| 33. | సృజంతం | 27 |
| 34. | గురు దత్త స్వయంభువే | 28 |
| 35. | అత్రి పుత్ర! దత్తదేవ! | 28 |
| 36. | అత్రి ప్రియ పుత్ర మాశ్రయే | 28 |
| 37. | స్మరామితం సదా దత్తం | 29 |
| 38. | గురు రాజ రాజ రాజం | 29 |
| 39. | దత్తామాయాం కోను తరతి | 29 |
| 40. | నమో నమో రాహు కేతుభ్యాం | 30 |
| 41. | యాచే శ్రీరామం | 30 |
| 42. | షిరిడి సాయి - పర్తిసాయి | 31 |
| 43. | నగుమోముతో నడిచెడివాడు | 31 |
| 44. | యోగ్యుడ కాను | 32 |
| 45. | శ్రీసత్యనారాయణ రాజు | 33 |
| 46. | ఎంతో దయగలవాడు | 33 |
| 47. | ఎట్లా కొలిచేది ఓ సాయీ | 33 |
| 48. | నన్ను కూడా బ్రోచినావా | 33 |
| 49. | పరువు నిలబెట్టినావు పరమాత్మా | 34 |
| 50. | వందే దత్తాత్రేయమ్ | 34 |
| 51. | మామవ దత్త ప్రభో! | 35 |
| 52. | దర్శయ చరణమ్ | 35 |
| 53. | శబ్దమేకం కథయ | 36 |
| 54. | ప్రవృత్తి నివృత్తి శాఖాద్వయమ్ | 37 |
| 55. | దయామయా శ్రీ దత్తాత్రేయ | 39 |
| 56. | దత్తాత్రేయాదన్యత్ తుచ్ఛమ్ | 40 |
| 57. | తవ కరుణైవ హి సర్వం దత్త | 42 |
| 58. | కాషాయ చేల | 43 |
| 59. | హే దత్త వైశ్వానరాగ్నే | 45 |
| 60. | గాయంత మారక్ష దత్త | 46 |
| 61. | బ్రహ్మజ్ఞానీ బ్రాహ్మణో హి | 48 |
| 62. | నిష్కామ కర్మ జనా ద్వివిధమ్ | 50 |
| 63. | దత్తాత్రేయ దత్తాత్రేయ | 51 |
| 64. | కేవల శబ్దో దేవతా కిమ్ | 52 |
| 65. | ఏకతో దత్త | 54 |
| 66. | దత్త గుర్వష్టకం | 55 |
| 67. | నీరాజనం | 58 |
| 68. | శ్రీ సద్గురు దేవ నామావళి | 59 |

# దత్తస్వామి దివ్యవాణి

"జ్ఞానమె దీపము, భక్తియె మార్గము నీ దయ నడవగ ఊపన్నా, దీపహీనుడును మార్గము నందున లక్ష్యము చేరును వెంకన్నా." (భక్తిగంగ)

జ్ఞానము మూల కారణము. భక్తి ప్రాప్తి కారణము. సేవ (కర్మ) ఫల కారణము మరియు స్వరూపము. ఈ మూడింటిని క్రమముగా శంకర–రామానుజ–మధ్వ రూపాలలో దత్త భగవానుడు యీ లోకములో ఉపదేశించినారు. కృష్ణుని గుణములను విని, కృష్ణుని గురించిన జ్ఞానము వలన రుక్మిణి కృష్ణుని యందు ఆకర్షిత (భక్తి) అయ్యెను. కావున బ్రహ్మజ్ఞానము అనగా జ్ఞాన యోగము భక్తికి మూల కారణము. ఈ ఆకర్షణ రూపమైన, భగవంతుని పొందాలనే తపనయే భక్తి. ఇట్టి తపన ద్వారా కృష్ణుని రుక్మిణి పొందగలిగినది కావున భక్తియే ప్రాప్తి కారణము. **"భక్త్యా త్వనన్యయా లభ్యః"** అని గీత. "అనన్య భక్తికి నేను లభిస్తాను", అని దీని అర్ధము. శంకరులు సైతము **"మోక్షసాధన సామగ్ర్యాం, భక్తి రేవ గరీయసీ" "భక్తిః కింనకరోత్యహో!"** అని భక్తియే అత్యుత్తమ సాధనమనియు, భక్తి దేన్నినైనా సాధించగలదనియు ప్రస్తుతించినారు. భక్తి ద్వారా పరమాత్మను పొందిన తరువాత, స్వామిని సేవించే భాగ్యమే (సేవా) కర్మ యోగము. సేవ భక్తికి నిరూపణము. ప్రాప్తి తరువాత రుక్మిణి పరమాత్మ యొక్క సేవ చేసినది కావున సేవ ఫలస్వరూపము.

శబరి, తిన్నడు మొదలగు భక్తులు జ్ఞానము లేకపోయినా భక్తి ద్వారా పరమాత్మను పొందినారు. వారికి పూర్వ జన్మలలో యీ జ్ఞానయోగము లభ్యమైనదని అర్ధము. కావున భక్తియున్నచో జ్ఞానమున్నట్లే. జ్ఞానమున్నచోట భక్తి జనింపక తప్పదు కావున భక్తి ఉన్నట్లే. జ్ఞాన పరాకాష్ఠయగు శంకరులను, భక్తి పరాకాష్ఠయగు మీరను పరమాత్మ సశీరరంగా ఐక్యము చేసుకున్నారని ప్రసిద్ధి.

**"యానః ప్రీతిర్విరూపాక్ష"** అను శ్లోకము లౌకిక విషయములందున్న ప్రేమయే భగవంతునియందున్న భక్తి యనబడునని చెప్పుచున్నది. ఈ భక్తియే పరాకాష్ఠకు చేరినచో పరాభక్తి యనబడును. ఈ స్థితిలో స్వామిపై పరిపూర్ణ ప్రేమయుండి, ఎట్టి విమర్శయు తర్కము స్వామియందు సహించజాలని విపరీత వ్యామోహము ఏర్పడును. ఈ దశలో స్వామి ఆగ్రహము కూడ మహాప్రసాదముగా భావించు పరిస్థితి ఇది. ఇదే నవవిధ

భక్తులలోని చివరిదియగు ఆత్మనివేదనము. మనోవాక్కాయములే (కర్మ కాయము చేతనే సంభవించును కావున మనోవాక్కర్మలే త్రికరణములు) ఆత్మయనబడును. ఇదే త్రికరణార్పణము. ప్రతి వ్యక్తితోను ప్రతి వస్తువుతోనుగల బంధములన్నియు తెగిన పూర్ణముక్తి (జీవన్ముక్తి) ఇదే. స్వామి బంధము ఒక్కటే మిగిలిన కైవల్యమిదే. ఇదే భక్తి యొక్క దశావస్థలలోని "ఉన్మాదము" అనగా బ్రహ్మపిచ్చి. ఈ ఉన్మాదములో స్వామి తప్ప, లౌకిక వస్తువుగానీ, లౌకిక వ్యక్తిగానీ, ధర్మా ధర్మ విచికిత్స గానీ, నరకాది భయములు కానీ ఉండవు. ఇదే అవధూతావస్థ. ఇది గోపికలకు కలిగెను. భగవంతుని ఇష్టమే ధర్మము. భగవంతునికి ఇష్టముకానిదే అధర్మము.

జ్ఞానయోగమునకు సద్గ్రంధములు ఎట్లు సాధనములో, భక్తి యోగమునకు భజన పాటలు అట్టి సాధనములు. భక్తి సూత్రకర్తయగు నారదుడు వీటిని సదా కీర్తించుట చేత దేవాసురులకు పూజ్యుడయ్యెను. అసురులు అనగా దుష్టులు సైతము వీటి వలన ప్రభావితులగుదురని అర్థము. నారదుడు భక్తి అనిర్వచనీయమన్నాడు. **"జారవచ్చ", "యధావ్రజగోపికానాం"** అను సూత్రములలో జారుని యొక్క లోలత్వము (నిష్ఠ) తో సమానమైనది భక్తియని, భక్తులకు ఉదాహరణముగా గోపికలను పేర్కొన్నాడు. **"తన్మయాహితే"** అను సూత్రములో భక్తులలో భగవంతుడు ఆవేశించి కైవల్య భావము అనగా తానే వారు, వారే తాను అనునట్లు ఉండునని చెప్పినాడు.

సంసార బంధములను ఆరు కొండలను దాటి, కేవల భగవద్బంధమనే ఏడవ కొండనెక్కి అచటనున్న భక్తి యను కోనేరు గంగలో ఒక్కసారియైన మునక వేయని జీవుని జీవితము వ్యర్థము. "ఒకసారి మునకేతునా – నా ప్రాణనాధా" అనే భజనతో భక్తి గంగలో ఒక్కసారి అయినా మునగండి.

**దత్తస్వామి**

**జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి**


## శ్రీ దత్త గురుదత్త ప్రభుదత్త



# 1. నరావతారము

శ్లో॥ అవతీర్ణనరో బ్రహ్మ । మార్గః కర్మ ఫలార్పణమ్ ।
జీవః సృష్టి కణః సృష్టిః । మిథ్యా తస్యైవ నాత్మనః ॥

**తా॥** అవతరించిన నరావతారమే బ్రహ్మము. ఆ బ్రహ్మమును ప్రసన్నము చేసుకొను మార్గము కర్మ మరియు కర్మ ఫలము యొక్క సమర్పణమే. జీవుడు సృష్టి లోని ఒక అత్యల్పమైన కణము. ఈ సృష్టి బ్రహ్మమునకే మిథ్య కానీ, జీవునకు కాదు.



# 2. శ్రీ వేణుగోపాల కృష్ణాయ వందనమ్

విజయపురిన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల వేదశాస్త్రాయతే।
జ్ఞాన సూర్యాయతే దత్తరూపాయతే శ్రీ వేణుగోపాల కృష్ణాయ వందనమ్॥

సర్వ విశ్వన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల వేదశాస్త్రాయతే।
జ్ఞాన సూర్యాయతే దత్తరూపాయతే – శ్రీ వేణుగోపాల కృష్ణాయ వందనమ్॥

## శ్రీ బ్రహ్మదేవుడు

సత్యలోకన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల సర్వవేదాయతే
హంసవాహాయతే బ్రహ్మదేవాయతే – సరస్వతీ ప్రాణనాథాయ వందనమ్ ॥

## శ్రీ దత్త గణపతి

శ్రీ మూషికన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల ధౌత దంతాయతే।
చారు నృత్యాయతే విఘ్న రాజాయతే – శ్రీ పార్వతీ ప్రాణ పుత్రాయ వందనమ్।
సిద్ధి బుద్ధి ప్రాణ నాథాయ వందనమ్॥

## శ్రీ వీరభద్రుడు

దక్షక్రతున్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల తీక్ష్ణ ఖడ్గాయతే।
శ్మశ్రు వక్త్రాయతే వీరభద్రాయతే – శ్రీకాళికా ప్రాణ నాథాయ వందనమ్॥

## శ్రీ షణ్ముఖుడు

క్రౌంచాచలన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల శక్తి భల్లాయతే।
షణ్ముఖాబ్జాయతే తారకాంతాయతే – వల్లీశ్వరీ ప్రాణ నాథాయ వందనమ్॥

## శ్రీ ఈశ్వరుడు

శ్రీశైల విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల కాల శూలాయతే।
ఫాల నేత్రాయతే భస్మ వక్త్రాయతే – భ్రమరాంబికా ప్రాణనాథాయ వందనమ్॥

## శ్రీ మణికంఠుడు

శబరీ గిరిన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల మంత్రమాలాయతే।
హరిహరాంశాయతే సుమణి కంఠాయతే – శ్రీమోహినీ ప్రాణపుత్రాయ వందనమ్॥

## శ్రీ వేంకటేశ్వరుడు

సప్తశైలన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల కేళి పద్మాయతే।
పద్మ నేత్రాయతే పద్మ వక్త్రాయతే – పద్మాసతీ ప్రాణనాథాయ వందనమ్॥
పద్మావతీ ప్రాణనాథాయ వందనమ్॥

## శ్రీ సూర్య భగవానుడు

ప్రాచీదిశిన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల శుక్ల వేదాయతే।
అరుణ బింబాయతే సూర్యదేవాయతే – ఛాయాసతీ ప్రాణనాథాయ వందనమ్॥

## శ్రీ కృష్ణుడు

గోవర్ధనన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల చక్ర వేగాయతే।
మకుట పింఛాయతే మధుర వంశాయతే – రాధాసతీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ రాముడు

సాకేత విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల చారు చాపాయతే।
సత్య వాక్యాయతే ధర్మ రూపాయతే – సీతాసతీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ హనుమంతుడు

ఆకాశ విన్యస్త పాదపద్మయతే – వామహస్తాలోల భూరి శైలాయతే।
రామ కార్యాయతే భీమ వీర్యాయతే – సువర్చలా ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ బుద్ధదేవుడు

మహాగయన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల జ్ఞానముద్రాయతే
ధర్మబోధాయతే బుద్ధదేవాయతే – యశోధరా ప్రాణనాథాయ వందనమ్ ॥

## శ్రీ అగ్నిదేవుడు

యజ్ఞాంతరన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల హోమ పాత్రాయతే।
సప్త జిహ్వాయతే ద్రవ్య వాహాయతే – స్వాహా సతీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ వరుణ దేవుడు

సప్తార్ణవన్యస్త పాద పద్మాయతే – వామ హస్తాలోల దీర్ఘపాశాయతే ।
మేఘరాజాయతే వరుణ దేవాయతే । సర్వ జీవ ప్రాణనాధాయ వందనమ్ ॥

## శ్రీ దేవేంద్రుడు

ఐరావతన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల హేతి వజ్రాయతే।
స్వర్గ నాధాయతే దేవరాజాయతే – శచీ సతీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ ఆదిశేషుడు

క్షీరార్ణవన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల నాగపాశాయతే।
విష్ణు తల్పాయతే శేషదేవాయతే – శ్రీ నాగినీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ గరుత్మంతుడు

వైకుంఠ విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల పూర్ణ కుంభాయతే।
విష్ణు వాహాయతే గరుడ రాజాయతే – వినతాంబికా ప్రాణపుత్రాయ వందనమ్॥

## శ్రీ కాల భైరవుడు

బ్రహ్మాండ విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల కాల పాశాయతే।
దత్త దూతాయతే భైరవాఖ్యాయతే – మాయాసతీ ప్రాణనాధాయ వందనమ్ ॥

## శ్రీ దత్తాత్రేయ స్వామి

సహ్యా శైలన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల బీజమాలాయతే।
అరుణ వస్త్రాయతే యోగిరాజాయతే – అనఘా సతీ ప్రాణనాధాయ వందనమ్॥

## శ్రీ షిరిడీ సాయి నాధుడు

శ్రీ షిరిడి విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల లోహ దండాయతే।
మౌళి వస్త్రాయతే సాయినాధాయతే – శ్రీ ద్వారకామాయి వాసాయ వందనమ్॥

## శ్రీ సత్య సాయినాధుడు

శ్రీ పర్తి విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల భస్మదానాయతే।
కేశ బింబాయతే మధుర కంఠాయతే – శ్రీ సత్య సాయీశ దేవాయ వందనమ్॥

## శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి

మైసూరు విన్యస్త పాదపద్మాయతే – వామహస్తాలోల యోగ ముద్రాయతే।
భక్తి గీతాయతే దత్త తత్త్వాయతే – శ్రీ సచ్చిదానంద దేవాయ వందనమ్॥

# 3. వేదాంతము

వేదాంతమును వినుమా । నాదాంతమును కనుమా।
మోదాంతమన్న ఇదియే । ఖేదాంతమన్న అదియే॥

ఊహకందనిదే పరబ్రహ్మము । జీవతారణమున కవతరించె।
ఉన్నదన్నచో ఊహకందేను। లేనిదన్నచో ఉన్న అనూహ్యము॥

తెలుసునన్నచో తెలియని వాడు । తెలియదన్నచో తెలిసినవాడు।
ఊహకందనిదే కనిపించును । కంట జూచియును తెలియగలేవు॥

పరబ్రహ్మమే ఆ భగవంతుడు । భగవంతుడే ఆ పరబ్రహ్మము।
శ్రీదత్తుడే ఆ భగవంతుడు । ఆ భగవంతుడే శ్రీ దత్తుడు॥

గుర్తుపట్టుట నీకు సాధ్యమా? ఆయన మాయలో మునులే పడిరి।
సుఖముల నిచ్చిన అందరు వత్తురు । కష్టము నిచ్చిన పారిపోవుదురు॥

అగ్ని పరీక్షలో ప్రేమలు తేలును । నేను కావలెనో ఆస్తి కావలెనో।
నన్ను చేరిన కష్టము వచ్చును । నన్ను వదలిన సుఖములు కల్గును॥

ఇహము చెడిపోవు । ముక్తిని నీయబోను।
సుఖము చెడు । దు:ఖము లభించు । సున్న అంతము॥

ఇతర దేవతల గొలిచి ఇహపరముల । పొందియున్నారు విజ్ఞులు బుద్ధి విదులు।
ఇహపరముల రెండింటను లాభము లేనపుడు । నన్ను కొలుచుట వెర్రితనము కాదా?।
విష్ణు దత్తుని బోలు వెర్రి వాండ్లు తప్ప । బుద్ధిమంతులు నన్ను విడిచెదరు కదా!॥

## 4. శ్రీదత్తదేవుని పిచ్చి ప్రేమ

దత్తదేవుని పిచ్చి ప్రేమతో నీ నిత్యసాధన తపము సాగించు
భక్తా! నీ నిత్యసాధన తపము సాగించు ॥దత్తదేవుని॥

ప్రేమతోడ తన కృష్ణుని తలచుచు – నిత్య ధర్మముల సంన్యసించిన
అట్టి రాధకే భక్తి యోగమున – అందరాని గోలోక మందెనే! ॥

తల్లిదండ్రులును పతులును సతులును – తనయులు తనయలు సర్వబంధములు
తెగితెగి పోవగ బంధములన్నియు – భగవద్బంధము ఒక్కటియె మిగుల ॥

దిక్కులలో ఎటు చూచిన గానీ – పరమాత్ముండే కనిపించుచుండు
అన్నపానములు నిద్రయు నుండవు – ప్రతి నిమిషంబును దత్తదేవుడే ॥

పరువు మర్యాద ధర్మము నరకము – సంప్రదాయములు పాపభీతియును
ఉల్లంఘించిన ఉన్మాదముతో – వ్రజవనితలవలె జీవించుచుండు ॥

నిత్యధర్మముల చేయనందులకు – లోకులు కాకులు పలురీతులుగా
కూయుచుండినను లెక్కింపకయె – లోక సంగమును పూర్తిగ వదలిన ॥

గజములు త్రొక్కిన పాములు కరచిన – సాగరమందున ముంచి వేసినను
శ్రీమన్నారాయణయను యను మంత్రము – విడవని ప్రహ్లాదుని వలె నుండుచు ॥

పరమాత్మ కనుల రక్త ధారలను – చూడగ ఏడ్చుచు రెండు కన్నులను
బాణము కొసతో పెకిలించి నట్టి – తిన్నని ప్రేమయె ఆదర్శముగా ॥

బృందావనమున మండుటెండలో – ఇసుక రేణువుల నిప్పుల కణముల
నడచుచు మాధవ మాధవ యనుచును – విలపించి రాధ ప్రాణము విడచెను ॥

స్వామి కోసమై ఏకైక సుతుని – శిరియాళుని తమచేతుల చంపియు
వండినట్టి ఆ తల్లిదండ్రులే – భక్తి యోగమున పరాకాష్టగా! ॥

తల్లిని విడచిన బాలశంకరుడు – తండ్రిని విడచిన ప్రహ్లాద శిశువు
భార్యా పుత్రుల రాజ్యము విడచిన – బుద్ధదేవుడే నీ ధ్యేయముగా ॥

ముత్యాల హారమిచ్చిన గానీ – రాముడు లేడని కొరకుచు విసరెను
నఖముల హృదయము చీల్చి చూపెగా – శ్రీరాముని హనుమంతుండటులనె ॥

## శ్రీదత్త కీర్తనలు



### 5. సాధ్యము కానిది లేదు

సాధ్యము కానిది లేదు–దత్తా నీకు
నీ కరుణకు కారణమేమి లేదు–దత్తా

ఈ పాపి కొండ నెత్త అపార శక్తియును
ఈ మహదయోగ్యుని బ్రోవ అకారణ కరుణయును
నన్నుద్ధరించగ నీలో కావలె రెండు.॥

## 6. ఋణము తీర్చజాలనయ్యా



నీ ఋణము తీర్చజాలనయ్యా। ఋషి రాజా।
నీ దయను పొగడ జాలనయ్యా। దత్తాత్రేయా దయాసాగరా।
ఏక భక్తి ఘనులు నీకెందరో యుండగా ఏమి హేతువో।
నాపై నీకింత దయ గలుగగ।
ఎన్ని జన్మలకైన। ఏమి చేసిన గాని। ॥నీ ఋణము॥

## 7. దత్త మాయను దాటగ లేరు

దత్త మాయను దాటగ లేరు-దేవతలైనా దేవర్షులైనా॥

క్రీగంట చూడ క్రీడించుచుందువు
కన్నుల త్రిప్ప కటకట లాడుదువు ॥దత్త మాయను॥

నరరూపమున నడచి వచ్చును
త్రిగుణ మాయను త్రిప్పుచునుండును
కనుగొన తరమే కాలునికైన
లీలా వినోదిని లెస్సగ చూడుము ॥దత్త మాయను॥

అహంకారము నంతము చేసి
మమకారమును మరల్చు మతనికి
నారాయణుడు నటనము నాపి
దారిని చూపు దరికి చేర్చును ॥దత్త మాయను॥



## 8. శ్రీమహాలక్ష్మి స్తోత్రము

తృప్తాస్స్మః మాతః ! తృప్తాస్స్మః
మధుసూదన సతి ! మంగళవతి ! (పల్లవి)

వాత్సల్యామృత హర్షవర్షిణి ! రుక్మిణి ! – వనమాలి మనోవాసిని !
వందే విదర్భ నందిని ! – వాసుదేవానంద సుందరి ! ॥ తృప్తాస్స్మః ॥

అస్మాకం సదనే చరతి – తవ చంచల కింకిణీక చరణే ।
సంతత చింతామణి గణ – సంతాన దాయిని కా చింతా ? ॥ తృప్తాస్స్మః ॥

## 9. నరుల కోసమే నారాయణుడు

నరుల కోసమే నారాయణుడు – నరరూపమున అవతరించగ ।
పశువైన గోవు కూడ గుర్తించి – క్షీరము నీయ స్వామికి భక్తితో।
మత్సరియగు సాటి మానవుడు – దండముతో తలమీద కొట్ట ।
జగన్నాధుడే తల్లడిల్లెను – చోరుడన్న నిందలతో – నవ్వుల పాలై నలిగి పోయెను।
రక్తధారతో నడచుచుండగ – వకుళ మాత చూచి ఏడ్చెను।

తిరునంబిదాసు బావిని త్రవ్వగ – మట్టిని మోసెను నరాకారమున।
ఆలస్యమేల చేసితివనుచు – స్వామిని కొట్టెను గునపముతో।
గడ్డము చిట్లెను రక్తము చిందగ – వెడలి పోయెను దేవాలయమునకు ।
విగ్రహమునందున ఆగదు రక్తము – తిరునంబిదాసు ఆలోకించి।
వలవల ఏడ్చెను చందన మద్దెను
చేతులు కాలగ ఆకుల పట్టి ప్రయోజనమేమి? పామరుడా!

## 10. వెంకటేశ్వర పాహిమాం

వేంకటేశ్వర వేంకటేశ్వర – వేంకటేశ్వర పాహిమాం॥
వేంకటేశ్వర వేంకటేశ్వర – వేంకటేశ్వర రక్షమాం॥ (పల్లవి)



ఊర్ధ్వ పుండ్ర విలక్షణాంకిత ఫాలదేశ సముజ్జ్వలమ్।
సప్త శైల విభూషణం నవనీల మేఘ సమప్రభం।
వామపార్శ్వ విలంబి మౌక్తిక దామచారు కిరీటినం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

అంసయో రుపరిస్ఫురద్ద్యుతి శంఖచక్ర సులక్షితం।
చక్రవాక సమాకృతి స్ఫుట కర్ణ భూషణ శోభితమ్।
స్వర్ణ వర్ణ ధగ ద్ధగద్ద్యుతి నూతనాంబర విభ్రమం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

చిత్ర పుష్ప సరోల్లసత్తులసీ దళాత్మక మాలికం।
వజ్ర మౌక్తిక దామ సంభృత చిత్ర చిత్ర విభూషణమ్।
శోణ పద్మ విశేషహార పరిష్కృతామల కంధరం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

చూతపల్లవ కోమలాధర నర్తితస్మిత సుందరం।
చందనాంక సముల్లస చ్చుబు కాంతకాంతి విలక్షణమ్।
ఉల్లసత్తిల పుష్ప సమ్మిత చారునాస మనోహరం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

ధౌత దీధితి మీన యుగ్మ కళాలసత్తల లోచనం।
కామచాప యుగభ్రువోరతి సుందరాకృతి భాసురమ్।
వామపాణి విలోల సౌరభ వర్షికోమల వారిజం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

దక్షిణాది గుణాలయం శుభ సర్వ సద్గుణ సాగరం।
పాపకూప నిమగ్న జీవ సముద్ధరం ధరణీధవమ్।
అంగుళీయక వజ్రదీధితి పాణినాఽభయదాయకం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

ఉజ్జ్వలాంగ సుదర్శనాభిధ చక్ర ఖండిత రాక్షసమ్।
సర్వ మంగళ దేవతా రమయా లసద్గురు వక్షసం।
శంఖచక్ర గదాఽ సిశార్ఙ్గ సమాఖ్య పంచ సమాయుధం।
వేంకటేశ్వరమాశ్రయే మమ కింకరిష్యతి వైకలిః ॥

యః పఠే దిద మద్భుతం స్తవ ముత్తమోత్తమ మాగమమ్।
సర్వ కష్ట విముక్తి మేతి సకృత్సుఖం లభతే నరః ॥
క్షీరసాగర శాయినం పరమాప్నుయాత్పర పూరుషమ్।
వేంకటేశ్వరమాశ్రయే మమ కిం కరిష్యతి వైకలిః ॥

## 11. తిరుపతి పోనేల?

ఎన్ని తిప్పలు ఈ లోకమున
నారాయణునకు నరరూపమున
తిరుపతి పోనేల? తిరుమల నెక్కగ నేల?
తిరముగ శ్రీవేంకటేశ్వరుడు
కట్టెదురుగనే కరుణించుచుండ ॥

## 12. చిలుకూరు శ్రీ దత్త వేంకటేశ్వరుడు



ఏడు కొండల వాడను నేనేలే। ఏడేడు లోకాల ఏలికను నేనేలే।
ఆపద మొక్కుల వాడను నేనేలే। ఆ పన్నగాధిప శాయిని నేనేలే।
వడ్డికాసుల వాడను నేనేలే। వరముల వడ్డించు దాతను నేనేలే।
అడుగడుగు దండాల వాడను నేనేలే। అడుగుతో భూమిని కొలచినది నేనేలే।
చిలుకూరులోనున్న విగ్రహము నేనేలే। చిలుకూరి వారింట నరరూపము నేనేలే।
గుర్తించిన వారు గురి తోడ వచ్చేరు। గుర్తించని వారు గుర్రుతో పోయేరు॥

## 13. శ్రీ కృష్ణావతార జ్ఞాపకాలు



గొల్లభామల గోల చేసిన గోపాలకుని కోటి లీలలు ।
బృందావనిని చిందు లేసిన మురళీధరుని తీపి పాటలు।
ఆహవంబున మోహనాశక పార్థసారధి తత్త్వబోధలు।
మాటిమాటికి గుర్తువచ్చెను మధురాధిపతి
మాటలన్నియు పాటలన్నియు ఆటలన్నియు ॥

గోవర్ధనమును గోటనెత్తిన గోవిందుని చిన్ని నవ్వులు।
కాళి యాహిని కాలదన్నిన గోపబాలుని తాండవంబులు।
నెమలి పింఛము కదులుచుండగ నీరజాక్షుని నర్తనంబులు।
మాటిమాటికి గుర్తువచ్చెను మధురాధిపతి
మాటలన్నియు పాటలన్నియు ఆటలన్నియు॥

పీతాంబరము తళుకు లొలుకగ వాసుదేవుని నడక సొగసులు।
తులసి మాలలు తూలుచుండగ తోయజాక్షుని సంధి పలుకులు।
విశ్వ రూపము ప్రదర్శించిన నారాయణుని అట్టహాసము।
మాటిమాటికి గుర్తువచ్చెను మధురాధిపతి
మాటలన్నియు పాటలన్నియు ఆటలన్నియు॥

పాంచజన్యము పూరించునెడ మధుసూదనుని ముగ్ధరూపము।
భీష్మ శరముల గాయములొప్ప చక్ర హస్తుని దూకు కోపము।
బృందావనిని రాధ ఏడ్వగ ద్వారకాపతి తీవ్రతాపము।

మాటిమాటికి గుర్తువచ్చెను మధురాధిపతి
మాటలన్నియు పాటలన్నియు ఆటలన్నియు॥

బృందావనము నందు నిలచిన సుందరాంగుని అందచందము।
సుమకరందము చిందు లొందగ కుందరదనుని మందహాసము।
ఇందీవరదృ గాత్మ మందిర మిందిరాపతి ఇందిందిరము।
మాటిమాటికి గుర్తువచ్చెను మధురాధిపతి
మాటలన్నియు పాటలన్నియు ఆటలన్నియు॥



## 14. కామేశ్వరి స్తుతి

కామేశ్వరి మయి కరుణాంకురు
భీమేశ్వరాంక గత కరభోరు ॥

పరబ్రహ్మ సింహాసనా సీనే – ఆనందామృత మధుర పానే।
సమస్త జగదంతర లీనే – బాలికేవ భువి లీలాయానే॥

హేలయా చాలయసి లోకం – లీలయా తారయసి శోకమ్।
శేముషీ మానయసి పాకం – సంపదా ఖేలయసి నాకమ్॥

కనక కింకిణీ క్వణిత చరణే – మణిరంజిత మాలా భరణే।
నాసాంత మాణిక్య స్ఫురణే – అరుణాంశు కౌశేయా వరణే॥

కాంచీపుర పీఠవిలాసిని ! – విపంచికా క్వణిత సుహాసిని।
మద కలభ ధీర గామిని ! – శశాంక శేఖర కామిని॥

జగదంబ ! విలంబి చికురే ! – కంబుగళే ! బింబాంశు నికరే ! ।
నితంబ సంబాధిత గమనే ! – వ్యాలంబే త్వామంబ శమనే ! ॥

క్వసా కామేశ్వరీ దేవీ – పరబ్రహ్మాధిష్ఠాన దేవతా।
చతుర్దశ భువన చక్రాణి – లీలయా దృశైవ చాలయంతీ – శ్రీమత్సింహాసనేశ్వరీ॥
క్వాహం
త్వత్పాద రజోరేణూనాం – ఏక రేణు కోటి కిరణానాం।
ఏక కిరణాంశ ప్రసాదేన – కించి దుజ్జీవిత జ్ఞానీ।

కించి దుర్త్కాంత ప్రవచన: ॥
క్వాహం (నేను ఎక్కడ)? ॥
క్వసా (ఆమె ఎక్కడ)?॥

## కాలభైరవ కీర్తనలు

### 15. కాలభైరవ స్తుతి

కాలభైరవ స్వామీ! త్వమేవ మమఖలు రక్షా ।
కాశీపుర రక్షణమిహ। కరోషి నయన స్పందైః ॥

అర్ధచంద్రాసినైకకరే । ఛిన్న మస్తకేన చాపరే।
కాలాంజ నాంబర కాలకాయ ఛ్ఛాయాబిః।
మహా శ్మశాన సంచారవిహార ॥

విభూతి మధ్య కుంకుమ బింబ ఫాలేన।
ఉభయ భుజ వివృత కాలకేశ జాలేన।
నీల కుసుమ మాలికా వలయ హారేణ।
ఆ కలి తోపి కరుణార్ణవ త్వాం నభజే కిం?
కాశీ విశ్వనాధం దత్త మహావతారం॥

అర్ధచంద్రాసినా ఛిన్న– మస్తకేన కరద్వయే।
సంహార భైరవం వందే ప్రహాస వికట స్వరమ్॥

### 16. కాలభైరవ స్వామీ

కాలభైరవ స్వామీ । కధ మధునా నాయాతి।
కాశీపుర పాలక పాహి । కామితార్ధం మమదేహి ॥ (పల్లవి)
కాల జటాభర చంద్ర కళాధర ! – కాలాగ్ని కుండ ఫాలలోచనహర !
కాళికా హృదయ కమలినీ చర ! – కాలదండ వలయ భ్రామణకర !॥

## 17. కామయే కాలాగ్ని శమనం

కామయే కాలాగ్ని శమనమ్
కాలకాలం కరుణాల వాలం కాలభైరవమ్ ॥ (పల్లవి)

మాయాజాలం – మదిరాలోలమ్।
మునిజనపాలం – మహాభీకర శూలమ్॥

పింగళ జటాజూటం – పాదోద్ధావిత ఖేటమ్।
గర్జనోజ్జ్వల విస్ఫోటం – ప్రస్థాన మహార్భాటమ్॥

శిరశ్చంద్ర ఖండం – ఫాలాగ్ని కుండమ్।
భ్రామిత కాలదండం – కంపమాన జగదండమ్॥

దేహోద్ధతజ్వాలాచండం – క్రోధపిండమ్।
భస్మీకృత – సర్వ భువన భాండమ్ ॥

## 18. తండ్రీ కాలభైరవా

తండ్రీ కాలభైరవా ! – తల్లీ కామాక్షీ
నాముందు వెనుక నిలవండీ – నన్నెప్పుడు కాపాడండీ।
కాలదండమును కాలశూలమును – కరముల గిరగిర త్రిప్పుచు మీరు
నాముందు వెనుక నడచుచుండగా – నాకేల భయము, నవ్వుచు నడచెద.॥

## 19. కాలభైరవ స్వామీ – కదలి రావా ఏమి?

కాలభైరవ స్వామీ। కదలి రావా ఏమి?
కాశీపుర పాలక పాహి – కామితార్థం మమదేహి॥ (పల్లవి)

కాల జటాలంకృత చంద్రకళాధర !
కాలాగ్ని కుండ ఫాలలోచనహర !
కాళికా హృదయ కమలినీ చర !
కాలదండ వలయ భ్రామణ కర ॥

## 20. భైరవాయతే – కాలభైరవాయతే

భైరవాయతే–కాలభైరవాయతే ।
ప్రదక్షిణానిమే–దేవ–మూఢ భక్తస్య॥ (పల్లవి)

కాశికాపురీ క్షేత్రలోక పాలనమ్
పింగళేక్షణ స్ఫురణ మాత్రమేవతే
భువన భాండక–ప్రళయ భస్మ కారకో
గర్జనోద్ధత–ధ్వని–కణస్తవ ప్రభో ॥



అష్ట సిద్ధయో పృష్ట భూతిభిస్సహ
భూతనాథతే కరుణ లేశ సంభవాః
సారమేయవత్ త్వయి సమర్పితార్థినాం
బోధయత్యహో శునక వాహనం తవ ॥

అరుణ వాససం భైక్ష్య భస్త్రికాభుజమ్
సాగ్ని పాత్రకం పృథుల మార్జనీధరమ్
శ్మశ్రుభీకరం కాల దండమండితమ్
కాళికా పతిం కాల కాలమాశ్రయే ॥

## 21. గురు దత్త పాహిమామ్

**గురుదత్త, శ్రీదత్త, ప్రభుదత్త పాహిమామ్**
**విధి దత్త, హరి దత్త, హర దత్త, రక్షమామ్॥**
**త్రిముఖాని షట్పాణి కమలాని బిభ్రాణ!**
**శ్రుతి సారమేయై స్సమావృత్త పదపద్మ!॥**

మూడు ముఖములను ఆరు పాణి కమలములను ధరించిన వాడా! కుక్కలైన నాలుగు వేదములచే చుట్టబడిన పాదపద్మములను కలవాడా!

**వాణీశ ! లక్ష్మీశ ! గౌరీశ ! జగదీశ !**
**షట్ఛాస్త్ర దివ్యాస్త్ర వేదాంత శాంతికర ! ॥**

ఓ వాణీపతీ! లక్ష్మీపతీ! గౌరీపతీ! జగత్పతీ! ఆరు శాస్త్రములను దివ్యాస్త్రములచే కూడిన వేదాంత శాస్త్ర బోధ ద్వారా శాంతిని ఇచ్చెడివాడా!

**జ్ఞాన ప్రచారార్థ మవ తీర్ణ నరరూప ।**
**వేద ప్రమాణ ప్రదీప ప్రవచనార్థ ॥**

జ్ఞాన ప్రచారమునకు నరరూపములో అవతరించిన వాడా! వేదప్రమాణము అను దీపముతో కూడిన ప్రవచనములను చేయుచున్నవాడా!

**మందహాసానంద నిష్యంద మధు బృంద।**
**కందర్ప సందోహ సౌందర్య! వందనమ్॥**

మందహాసమునందున్న ఆనందముతో నుండి వర్షించుచున్న మకరంద ధారలు కలవాడా! అనేక మన్మథుల యొక్క సౌందర్యము కలవాడా! నీకు వందనము.

## 22. అమృత వాక్యములు

విశ్వరథమిది అశ్వాలు వేదములగు ।
కాలకర్మ చక్రాలతో కదలుచుండు ॥
నేనె సారథి దత్తుండ నిజము పథిని ।
నలుగుచుందురు జీవులు నన్ను గనరు ॥

## 23. నిలబెట్టినావు

నిలబెట్టినావు నీరజాక్షా ! నన్ను
నడిపించినావు నారాయణా ! నన్ను


ఏమి చేసెదనయ్య ఏకాద్వితీయ నీకు ।
ఋణము తీర్చేదెట్లు ఋషినాయకా దత్త నీ
ఋణము తీర్చేదెట్లు ఋషినాయకా దత్త॥

మూగవాడైన నన్ను ముఖ్య గురువుగ చేసి
వెర్రినగు నాచేత వేదార్థమును పలికించి

పనిచేసినావనుచు జీత భత్యములనిచ్చి
మురిసేవు ఇది ఏమి మురిపెమయ్యా నీకు ।
మూలమూలము నీవె ముద్దు దత్తా కనుగొన్న ॥

## 24. తక్కువేమి మనకు

తక్కువేమి మనకు – శ్రీ దత్తుడొక్కడుండు వరకు (పల్లవి)



చాకలినే నరపతిగా చేసిన
శ్రీపాద వల్లభ శ్రీకృప యుండగ॥

శూలపాణియై దొంగల చంపిన
శ్రీపాద శివుడు అండగ నుండగ॥

వట్టిగేదెను క్షీరదాయిగ
చేసిన శ్రీ నరహరి మనకుండగ॥

పిడికెడు బియ్యము వేల భోజనముగ
వండిన శ్రీ నరసింహుడుండగ॥

తన మలమునే హేమముగ మార్చిన
శ్రీ మాణిక్య ప్రభువు మనకుండగ॥

సటకా కొట్టుచు యమునే తరిమిన
శ్రీ షిరిడి సాయి మన వెంట నుండగ॥

వేలాది మహిమలు చూపుచు
బోధక శ్రీ సత్యసాయి చెంతనుండగ॥

త్రిలోక దుర్లభ బ్రహ్మ జ్ఞానదుడు
శ్రీ దత్తస్వామి మనతో నుండగ॥

(ఫలశ్రుతిః నిరాశ దూరమై, ఉత్సాహం కలుగుతుంది.)


## 25. శ్రీ బ్రహ్మాస్త్ర స్తోత్రము

నమో నమో బ్రహ్మాస్త్రాయ – సర్వశోక వినాశకాయ।
సాంధ్య దీధితి భామయాయ – వేద మంత్ర ప్రజ్వలనాయ ॥ ॥నమో నమో॥

ఇచ్ఛయైవ వ్యక్త జగతే – సర్వ సాధ్య విభూతి మహతే।
అప్రతీప మేవ విశతే – బ్రహ్మతేజో రాశి లసతే ॥ ॥నమో నమో॥

జప కమండలు తోయజాయ – బ్రహ్మవాక్య విజృంభితాయ।
సర్వదైవత వందితాయ – సేవకాయిత సర్వాస్త్రాయ ॥ ॥నమో నమో॥

అనఘా శక్తి ప్రచోదకాయ – దత్తాత్రేయ స్వరూపకాయ।
ఆగమ విద్యుదుజ్జ్వలాయ – జ్ఞాన మహాగ్ని జ్వాలికాయ ॥ ॥నమో నమో॥



## 26. శ్రీమన్నారాయణ సుదర్శన స్తోత్రము

వందనీయం విష్ణు చక్రం – వారణార్థం ఛిన్న నక్రమ్।
ఖండితాసుర వృత్తి వక్రం – రక్షితామరలోక శక్రమ్ ॥ ॥వందనీయం॥

ఆశ్రితామర భాగధేయం – విక్రమోజ్జ్వల మప్రమేయమ్।
ఆగమాంతర మంత్ర గేయం – శ్రీ సుదర్శన నామధేయమ్ ॥ ॥వందనీయం॥

కార్తవీర్య మహావతారం – చోరదండన లోకచారమ్।
ధారయాహృత భూమి భారం। విద్యుదుజ్జ్వల వల్లిహారమ్ ॥ ॥వందనీయం॥

మాధవాంగుళి నాభిసారం – దత్తభక్త విపత్తి పారమ్।
అష్టసిద్ధి మహత్త్వహారం – శత్రు కర్తన కోటి హీరమ్ ॥ ॥వందనీయం॥

## 27. శ్రీ త్రిశూల మహాస్తోత్రం

### (పాశుపతాస్త్ర మహాస్తోత్రమ్)

కాలకాల కరాళ శూలం – కామితార్థం కల్పయేన్నః
ప్రళయకాల భయాన కోగ్రం – విద్యుదగ్ని వివర్షణాగ్రమ్॥ ॥కాలకాల॥

రాక్షసాధమ భస్మశేషం – రావణస్తవ వక్త్ర ఘోషమ్
మన్మధాకృతి దాహరోషం – త్రివిధ కర్మ ఫలాగ్ర వేషమ్॥ ॥కాలకాల॥

దత్తసేవక శత్రునాశం – ఖండితాత్మ ప్రతిఫలాశమ్
పాతితాంతక జగదధీశం – ధూతభీకర కాలపాశమ్॥ ॥కాలకాల॥

విద్యుదుజ్జ్వల దగ్నిజాలం – కౌరవాణాం మరణలోలమ్
పార్ధదృశ్యం గరళ నీలం – వ్యాసబోధాద్విదిత లీలమ్॥ ॥కాలకాల॥

## 28. శ్రీకాలభైరవ కాలదండ స్తోత్రం

**కాలభైరవ కాలదండం – కంపతర్జిత బ్రహ్మాండమ్**

దత్తసేవక రక్షణార్ధం – ప్రార్ధయామో బద్ధదీక్షమ్॥ ॥కాలభైరవ॥
దత్తభక్త విరోధిమారం – నామశేషిత దైత్యశూరమ్
ఆయుధానా మేక వీరం – ధ్వస్త త్రిజగ దహంకారమ్॥ ॥కాలభైరవ॥

లోక భాండ విభేద దక్షం – దుష్ట శిక్షణ శిష్ట పక్షమ్
సృష్టి చక్ర పరిభ్రమాక్షం – సర్వరాక్షస జాతి రూక్షమ్॥ ॥కాలభైరవ॥

వేద పూరుష పాణినీతం – దత్తదేవ కటాక్షపూతమ్
జీవకర్మ విపాకపాతం – గర్వితాసుర హృదయఖాతమ్॥ ॥కాలభైరవ॥

## 29. శ్రీ కల్కిదేవం నమామ్యహం

శ్లో॥ ఆకాశ దాగతం శుద్ధం। ధర్మదేవీ సముద్ధరమ్।
అధర్మ కలి దైత్యఘ్నం। కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ శ్వేతాశ్వ వాహనం నీలం। మృగాంకమివ చంద్రగమ్।
చంచత్ విద్యుల్లతా ఖడ్గం। కల్కిదేవం నమామ్యహమ్ ॥



శ్లో॥ కలి దూషిత భక్తార్తి – చ్ఛేద తామ్రాక్ష వీక్షణమ్ ।
దృష్టం కలియుగాంతాయ । కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ శంబల క్షేత్ర సంభూతం । విప్ర విష్ణు యశస్సుతమ్ ।
మహా యోగేశ్వరం సాక్షాత్ । కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ సాధురోదన సంజాత – రోష కల్లోల సాగరమ్ ।
చరంతం వసుధాం సర్వామ్ । కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ మహాప్రళయ సంహార – మహోదగ్ర పరాక్రమమ్ ।
కర్తుం సత్యయుగారంభం । కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ కర్తార మపి భర్తారం । హర్తారం జగతాం ప్రభుమ్ ।
త్రిమూర్తి రూపిణం మూలం । కల్కిదేవం నమామ్యహమ్ ॥

శ్లో॥ దుష్కాల నాశకం శూరం । భక్తరక్షణ దీక్షితమ్ ।
దశావతార మాధారం । కల్కిదేవం నమామ్యహమ్ ॥

**ఫలశ్రుతి**

శ్లో॥ కల్కిదేవాష్టకం కృష్ణ – కృతం యః పఠతి క్షణాత్ ।
కలికల్మష కష్టేభ్యః । ముక్తోభవతి నిర్భయః ॥

## 30. శ్రీ దత్తాత్రేయం నమామ్యహమ్

శ్రీదత్తాత్రేయం నమామ్యహమ్
హంస, గరుడ, నంది వాహమ్॥ **(పల్లవి)**

బ్రహ్మ విష్ణు శివ మూలాధారం – వర్షిత వేదాంతామృత ధారమ్
కుంద కుశేశయ కువలయ హారం – క్షణ కృత జంభాసుర సంహారమ్॥

వేద శాస్త్ర మథనామృత సారం – దృష్ట్వైవ తారిత ఘన సంసారమ్
సంకల్పాకృతి మాయాజాలం – విచిత్ర లీలా వినోద కాలమ్॥


## 31. నమో నమో గురు దత్తాయ

నమో నమో గురు దత్తాయ – బ్రహ్మజ్ఞాన విత్తాయ
అఫల ప్రేమోన్మత్తాయ – కరుణారసభర చిత్తాయ॥ (పల్లవి)

శంఖచక్ర ఢమరుక శూల–
కుండీమాలాధారిణే, మనోహారిణే,
త్రిభువన సంచారిణే, కుమతి జన సంహారిణే,
సహ్యాచల విహారిణే, జగత్కారిణే॥

సనక సనందన సనత్కుమార
సనత్సుజాతాఖ్య – చతురాగమ సారమేయాయ,
తర్కామేయాయ – ముని మనోనేయాయ,
పరమ ధ్యేయాయ – సుందర కాయాయ యోగి నాయకాయ॥
జీవోద్ధారకాయ – మాయాతారకాయ,
ధిషణా ప్రేరకాయ – జ్ఞాన కారకాయ,
దైత్య మారకాయ – విపన్నివారకాయ॥

## 32. వేదనాయక దత్త పాదమాశ్రయే



వేదనాయక దత్త పాదమాశ్రయే
ఆశ్రిత ప్రాణినాం సద్యః ఖాదితాఖిల ఖేదమ్
జ్ఞాన ప్రదానేన హృదయమేదురిత మోదమ్
న్యాసమాత్రేణైవ నాశిత నాస్తిక వాదమ్
నఖ కాంతి కిరణైరనాద్య విద్యా భేదమ్ ॥

## 33. సృజంతమ్

సృజంతం శాసంతం సంహరంతమ్
జగంతి సంతతం చింతయే శ్రీదత్తంతమ్॥

యోగ విద్యా సత్యసారం బోధయంతమ్
సత్య దర్శన లాలసా నాకర్షయంతమ్
మానవేభ్యో మానవాకృతి రవతరంతమ్
అష్టసిద్ధిభిరాస్తికత్వం ప్రతిష్ఠాపయంతమ్॥

## 34. గురు దత్త స్వయంభువే

గురు దత్త స్వయంభువే,
శ్రీదత్త విష్ణవే, ప్రభుదత్త శంభవే,
నమో వేదాంత విభవే॥

ధియాం నళినీనా ముదయ భానవే,
శ్రితానాం సాక్షాత్కామధేనవే,
అనసూయా ప్రియ మధ్య సూనవే,
వేదశునకావృత చారు జానవే ॥

## 35. అత్రి పుత్ర ! దత్తదేవ !

అత్రి పుత్ర! దత్తదేవ! – శ్రుతి పవిత్ర! సచ్చరిత్ర!
కేళి చిత్ర! పుత్ర మత్ర! – త్రాహిమాం శత పత్ర నేత్ర!
అజ్ఞాన తిమిర భేద పద్మమిత్ర! – ప్రజ్ఞాన చిదనఘా సత్కళత్ర!
విజ్ఞాన రూఢ తత్త్వ సుధాపాత్ర! – సుజ్ఞాని మానవార్ధ ధృత మానవగాత్ర!

## 36. అత్రి ప్రియ పుత్ర మాశ్రయే

అత్రి ప్రియ పుత్ర మాశ్రయే
దత్తం భార్గవ ప్రణత చరణమ్॥

జ్ఞానా భరణం, మాయా వరణం, భక్తోద్ధరణం, త్రిగుణ కరణమ్ ।
నిజాను చర వర– కోటిత్రయ సురకర–సేవామోద భరమ్ ।
అమేయ శమదమ– సమత్వ మతి గతి– విముక్తి కరవరదమ్ ॥

## 37. స్మరామితం సదా దత్తం



స్మరామితం సదా దత్తం ।
బ్రహ్మ విష్ణుం శంకరం నరావతారమ్॥
శ్యామారుణ  ధవళ మిశ్రకాంతిమ్
వేదాంత శాంతిం । ధూతమాయా భ్రాంతిమ్॥
బహుజన్మ సాధనైక సాధ్యం । వేదారాధ్యం । కాలత్రయా బాధ్యమ్
శ్రితధర్మ దేవతా ధేనుం । శ్రుతి శునక వృత జానుమ్ ।
ముని మనః కమల భానుమ్ ॥

## 38. గురు రాజ రాజ రాజం

గురు రాజ రాజ రాజమ్
స్తౌమి శ్రీదత్త మహారాజమ్
వేదాంత విషయ జగతీ సమ్రాజమ్
పాపిభ్యోఽపి దయా సుధార్ణవ భాజమ్ ॥
మందార మకరంద మధుర మందహాసమ్
కుందార వింద కుముద బృందాంశుభాసమ్
తిల కుసుమ సమాయత మనోహరనాసమ్
స్కంద భార్గవ పింగళ నాగాది దాసమ్ ॥

## 39. దత్తామాయాం కోను తరతి

దత్తామాయాం కోను తరతి ?
నచే ద్దత్త మేవాను సరతి ॥
వాసవాదయ ఏవతత్ర గళితాః ।
బ్రహ్మర్షయోఽపి తత్పాద పతితాః ।
నాభి జానత ఏవతం నరతనుమ్ ।
నరా వేద శాస్త్ర మహావిదోఽపి ॥

## 40. నమో నమో రాహు కేతుభ్యాం



నమో నమో రాహు కేతుభ్యామ్
రవి శశి గ్రాహకాభ్యామ్
రాక్షస శరీరార్ధ భాగాభ్యామ్ ॥ (పల్లవి)

మహా సర్పమస్తక కాయాభ్యామ్
మహీవలయచ్ఛాయా గ్రహాభ్యామ్
మహా మహా పరాక్రమాభ్యామ్ ॥ ॥నమో నమో॥

దుష్కర్మ ఫలదాన దూతాభ్యామ్
దుర్జన గుణపరివర్తన దక్షాభ్యామ్
దీనజనార్తి భక్తి దాయకాభ్యామ్ ॥ ॥నమో నమో॥


అపసవ్య జీవార్ధమపసవ్య చరాభ్యామ్
తమోగుణనాశాయ తమోగ్రహాభ్యామ్
అసురరూప జనార్ధమసురాయితాభ్యామ్ ॥ ॥నమో నమో॥

కయానశ్చిత్రకేతుం కృణ్వన్మంత్ర మందిరాభ్యామ్
మాషపూపకుళుత్థపాక దాన ప్రశమితాభ్యామ్
భానువాసర నాగరూప స్కంద పూజాప్రియాభ్యామ్ ॥ ॥నమో నమో॥

పరమపద సోపానమార్గ పరీక్షా పన్నగాభ్యామ్
కుటిల కుండలినీ వృత్తిభుజగీశాసకోరగాభ్యామ్
కష్టప్రదాన పరిణతి పరిణామ మోక్షప్రదాభ్యామ్ ॥ ॥నమో నమో॥

దుర్గుణ శమన ధర్మమార్గ ప్రవృత్తి కారకాభ్యామ్
మహార్తి భవపరమ భక్తి నివృత్తి దాయకాభ్యామ్
దుష్టభూయిష్ఠ కలియుగ సర్వజన గురువరాభ్యామ్ ॥ ॥నమో నమో॥

## 41. యాచే శ్రీరామం



యాచే శ్రీరామం తవాస్మీతి యాచే శ్రీరామం ॥ పల్లవి ॥
శ్రీరామం రఘురామం। కోదండరామం కళ్యాణరామం।
పట్టాభిరామం పావన రామం ॥


శరణంభవ శరణంభవ శరణంభవ శ్రీరామ
కరుణాంకురు కరుణాంకురు కరుణాంకురు రఘురామ ॥యాచే॥

తనువిజిత కామం। హతదితిజ స్తోమమ్
నవజలదశ్యామం। మైధిలీ వామమ్ ॥యాచే॥
హనుమదర్చితం। భరత పూజితమ్।
లక్ష్మణ వందితం। శత్రుఘ్న సత్కృతమ్। సీతా సేవితం ॥యాచే॥

దశరథాత్మజం। విపులాక్షి వారిజమ్
ఏకశిలీ ముఖ హత। దశముఖ భాజమ్ ॥యాచే॥

అంసారోపిత దివ్యశార్ఙ్గ కోదండమ్
ఆత్మనా వ్యాప్త చరాచర జగదండమ్ ॥యాచే॥
గౌతమ సతీశిలా శాప విమోచనమ్
శాంత విలోకనాంత కరుణామృత సేచనమ్ ॥యాచే॥
బాల శరదంభో ధరాంశు రోచనమ్
స్ఫుర త్తరుణ మీనాయత విలోచనమ్ ॥యాచే॥

## 42. షిరిడి సాయి – పర్తిసాయి



పంచ గేహినాం భిక్షయాచరం – షిరిడి సాయినం దత్తమాశ్రయే
అరుణ వాససం కేశ మండలం – సత్యసాయినం దత్తమాశ్రయే
అభయ దాయకం సటక ధారిణం – షిరిడి సాయినం దత్తమాశ్రయే
హస్త చాలనాత్ భస్మ వర్షిణం – సత్యసాయినం దత్తమాశ్రయే



షిరిడి వాసినం సిద్ధయోగినం – షిరిడి సాయినం దత్తమాశ్రయే
పర్తివాసినం పరమ పావనం – సత్యసాయినం దత్తమాశ్రయే ॥

## 43. నగుమోముతో నడిచెడివాడు

నగుమోముతో నడిచెడివాడు। నన్నేలిన నారాయణుడు
దర్శనమిచ్చిన దత్తాత్రేయుడు। దయామయుడైన శ్రీసత్యసాయి (పల్లవి)

కాలాంబుద కేశ జటా జూటాలంకృతుడు।
దివ్య భక్తి గాన గంగాధారా దాయకుడు।
జ్ఞానాగ్ని చక్షుషా నాస్తిక మత దాహకుడు।
విభూతిని సృష్టించెడి విశ్వేశ్వరుడు ॥ ॥నగుమోముతో॥

కాషాయముతో కమనీయ రూపముతో।
వేదాంత సార వాక్య విన్యాసముతో।
వ్రేలిని త్రిప్పుచు కర్మఫలముల వ్రాతలతో।
సామగానముతో సత్య లోకేశ్వరుడు ॥ ॥నగుమోముతో॥

చిత్రావతీ విరజా తీర పర్తి వైకుంఠములో।
సాధు సజ్జన సందోహ క్షీర సాగరములో।
దుర్మత ఖండన వాద సుదర్శన చక్రముతో।
సాక్షాత్తుగా వచ్చిన శ్రీసత్యనారాయణుడు ॥ ॥నగుమోముతో॥

## 44. యోగ్యుడ కాను



యోగ్యుడ కాను ఏ విధి చూసిన ఓ సాయీ!
యోగ్యుడ కాను ఓ సత్య సాయీ! ॥ (పల్లవి)

రత్నాకర వంశ క్షీర సాగర రాకా సుధాకరా!
ఈ సృష్టిలోన నీకన్న యోగ్యుడు ఎవరని పలికితివీ॥

సత్యము తెలియును ఓ సత్యసాయీ! అసత్యము
–లాడకుమా ।
నాపైనున్న నీ అకారణ కరుణయే నీ పలుకుకు కారణము ॥

పుట్టపర్తి పుట్టలోన దాగి ఉన్న దత్తరూపా
సత్యసాయి నాగరాజ దర్శనమ్ము నీయవయ్యా ॥

## 45. శ్రీ సత్యనారాయణ రాజు

శ్రీసత్యనారాయణ రాజు – సర్వలోకాలకు రాజాధిరాజు ॥ (పల్లవి)
అనంతపురము దాహార్తులకు గంగాజలముల నిచ్చిన దాత ॥
ఉచిత విద్యతో విద్యార్థులకు క్రమ శిక్షణ నేర్పిన గురువు ॥
లక్షలు చేసెడి శస్త్రచికిత్సల పైసయు లేకయె చేయించినాడు ॥
పండిత కవులకు బంగారు గొలుసులు చేతితో సృష్టించి ఇచ్చినవాడు ॥
ఆధ్యాత్మ పథమున నిస్స్వార్థ సేవలకు మురిసి మురిసి మోక్షమిచ్చినవాడు ॥

## 46. ఎంతో దయగలవాడు

ఎంతో దయగలవాడు । ఈశ్వరాంబా ముద్దుల తనయుడు। ఎంతో దయగలవాడు (పల్లవి)
సంసారార్ణవ మజ్జనార్త సర్వజీవులను। దరిచేర్చగ తారకుడై తానే దూకినవాడు।
వేదవేద్యుడైనను పామరజన బోధకుడైనాడు – దేశవిదేశాలను ఉద్ధరించు ఈనాడు ।
సత్య ధర్మ శాంతి ప్రేమల స్థాపనకై। పగలనక రేయనక శ్రమించు చున్నవాడు ॥

## 47. ఎట్లా కొలిచేది ఓ సాయీ

ఎట్లా కొలిచేది ఓ సాయీ నిన్ను నేను ఎట్లా కొలిచేది ఓ సత్య సాయీ
ఎట్లా పొగిడేది ఓ సాయీ నీ కరుణను ఎట్లా పొగిడేది ఓ సత్య సాయీ ॥

## 48. నన్ను కూడా బ్రోచినావా

నన్ను కూడా బ్రోచినావా, నళినదళ లోచనా ! (పల్లవి)
మానవాధమ పంక్తిలోనే । అంటరాని వాడనయ్యా ।
మద్యపానము చేసి చేసి, మత్తులోన మునిగినావు ॥
మంచి చెడులను వేరు చేయక, నన్ను కూడా కాచినావు ॥
కరుణకైనా హద్దులున్నవి, హద్దులన్నీ దాటినావు ।
నీ దయకు నేనే దృష్టాంతమన్న, పారమే లేని దయాజలధి వీవు ॥

## 49. పరువు నిలబెట్టినావు పరమాత్మా

పరువు నిలబెట్టినావు పరమాత్మా – నా పరువు నిలబెట్టినావు
బరువు నెత్తుకున్నావు భగవంతా – నా బరువు నెత్తుకున్నావు **(పల్లవి)**

ఓ పుట్టపర్తి బాబాయి ! ఓ షిర్డీ పెదనాన్న ! ఓ దత్త కన్న తండ్రీ !
నా కర్మ ఫలములన్ని కఠినంబులై ఎదురొడ్డి నిలువ ।

నీ చేయి గుండ్రముగ త్రిప్పినావు– నీ చేతి సటకాను ఝుళిపించినావు ।
కరుణా కరంబైన నీ కడగంటి చూపుతో ఒకసారి నను జూచి ।
సిరుల వర్షించినావు, వీడు నా వాడని నన్నాదుకున్నావు ॥

## 50. వందే దత్తాత్రేయం



వందే దత్తాత్రేయం – బ్రహ్మజ్ఞానమమేయమ్ ॥పల్లవి॥
అనసూయా ప్రియబాలం – మునిజన మానసపాలం ।
నిగూఢ మాయాజాలం – వేశ్యా మదిరా లోలమ్ ॥ ॥వందే దత్తాత్రేయం॥

కార్తవీర్య గురువర్యం – సంసార తమ స్సూర్యం
భక్తావన దినచర్యం – జ్ఞానప్రచార కార్యమ్ ॥ ॥వందే దత్తాత్రేయం॥

ఆగమ గీతాగమ్యం – కాషాయాంబర రమ్యం
అనఘాదయితా కామ్యం – జ్ఞానబోధ బహుసౌమ్యమ్ ॥॥వందే దత్తాత్రేయం॥

కాశీగంగా స్నానం – పావనతుంగా పానం
కొల్హాపుర భిక్షాన్నం – సహ్యాచల కృత శయనమ్ ॥ ॥వందే దత్తాత్రేయం॥

## 51. మామవ దత్త ప్రభో!

**మామవ దత్త ప్రభో!**
**కపిం కపిలావతార!** (పల్లవి)

ఓ దత్త ప్రభో! బ్రహ్మర్షియైన కపిలునిగా అవతరించినవాడా! కపినైన నన్ను కాపాడు. (కోతి వలె జీవుని మనస్సు అతి చంచలమైనది.)

**తవ పద కమలాఽఽ ఽనతమ్,**
**కోమల కమలా హృదయ!**

నీ పాద పద్మములయందు శిరస్సునుంచిన నన్ను, సుకుమారమైన శరీరాంగములుకల శ్రీలక్ష్మీమాతను హృదయమందు నిలుపుకొన్న ఓ దత్త ప్రభో! హే కపిలావతార ! దయతో కాపాడు.

**భవ పల్వల సంకులమ్,**
**త్రిమత సమన్వయ మూల!**

శంకర–రామానుజ–మధ్వాచార్యుల స్వమత వేదాంత సిద్ధాంతములకు పరస్పర విరోధం లేకుండగ ఖచ్చితమైన తర్కంతో వేద ప్రమాణానుసారం చేసిన త్రిమత సమన్వయమునకు మూల కారణమైన వాడా! ఓ దత్త ప్రభో! హే కపిలావతార! ఈ ప్రపంచమనే ఊబిలో దిగబడిన నన్ను కాపాడు.

**త్వత్తో న పరా గతిః,**
**త్వమేవ శరణం నాథ!**

నా స్వామీ! నీవు తప్ప నాకు వేరే ఏ గతియునూ లేదు. నిన్నే శరణము జొచ్చితిని. ఓ దత్త ప్రభో ! హే కపిలావతార ! కపినైన నన్ను కాపాడు.

## 52. దర్శయ చరణం దత్తాత్రేయ

**దర్శయ చరణం దత్తాత్రేయ** (పల్లవి)

ఓ దత్తాత్రేయా! నీ దివ్యమైన పాద పద్మములను నను దర్శింపచేయి.

**భవాబ్ధి తరణం, భవ పాశ హర!**

ఈ ప్రాపంచిక విషయాలపట్ల జీవులకు కలిగే అమితమైన ఆకర్షణలను హరింప చేసి కేవల సత్య జ్ఞానము చేతనే నీ దివ్య పరబ్రహ్మ తత్త్వమునందు ఆకర్షణను కలిగించే ఓ దత్తాత్రేయా! ఈ సంసారమనే సాగరాన్ని దాటడానికి పడవవంటి నీ దివ్య పాద పద్మములను నను దయతో దర్శింపచేయి.

### కరుణాభరణం, కిరణ కారణ!

సృష్టిక్రమంలో మొట్ట మొదటి పదార్థమైన తేజస్సును సృష్టించిన దత్తాత్రేయా! కరుణనే ఆభరణముగా ధరించిన నీ దివ్య పాద పద్మములను నను దయతో దర్శింపచేయి.

### జ్ఞానాచరణం, ప్రజ్ఞాన ఘన!

నిత్యమైన, సత్యమైన, సంపూర్ణమైన, అద్భుతమైన ఆధ్యాత్మిక జ్ఞానమే మూర్తీభవించిన ఓ దత్తాత్రేయా! జ్ఞానయోగమును పొందడానికై మేము వేసే మొదటి అడుగుకు స్ఫూర్తిభూతములైన నీ దివ్య పాద పద్మములను దయతో దర్శింపచేయి.

## 53. శబ్దమేకం కథయ, కథమపి చ దత్త !

**శబ్దమేకం కథయ, కథమపి చ దత్త !** (పల్లవి)

ఓ దత్తప్రభో! ప్రయత్న పూర్వకంగానో లేక అప్రయత్నంగానో, ఏదో నీకు నచ్చిన విధంగా, మాయందు కరుణతో ఒక్క మాటనైనా మాట్లాడరాదా!

### కంఠ శంఖ తీర్థం, జ్ఞాన గంగాంగ !

ఓ దత్తా ! పరమ పవిత్ర గంగానది వంటి ఆధ్యాత్మిక జ్ఞానమునే దేహముగా కలిగిన వాడా ! నీవు మాట్లాడే ఆ ఒక్క మాట నీ కంఠమనే శంఖము నుండి బయల్వెడలే పరమ పవిత్ర గంగా జల తీర్థము వంటిది.

(గంగా జలము పరమ పవిత్రమైనది. అటువంటి గంగాజలాన్ని శుద్ధమైన శంఖంలో పోసినపుడు మరింత పరమ పవిత్రంగా మారుతోంది. సామాన్యంగా కంఠమును శంఖంతో పోలుస్తారు.)

### తత్త్వసార కరకాం, వేదాంత వర్ష!

వేదాంతమనే ఆధ్యాత్మిక జ్ఞానమును వర్షధారలుగా కురిపించువాడా! నీవు మాట్లాడే ఆ ఒక్క మాట ఆధ్యాత్మిక జ్ఞానము యొక్క సారమే ఘనీభవించగా వర్షంలో ఆకాశంనుండి పడే వడగళ్లవంటిది.

(పెద్ద పెద్ద వర్షాలు పడినపుడు ఆ వర్షధారలలో నీరు ఘనీభవించగా ఏర్పడిన వడగళ్లు పడడం మనకు సర్వ సాధారణ అనుభవము.)

**మోహాద్రి భేదకం, విజ్ఞాన వజ్ర!**

జ్ఞానమనే అఖండమైన తర్కాన్నే వజ్రాయుధంగా ధరించినవాడా! నీవు మాట్లాడే ఆ ఒక్క మాట ప్రాపంచిక మోహమనే పెద్ద పర్వతాలనే బ్రద్దలు కొడుతుంది.

(పౌరాణికంగా ఇలా చెప్తారు. ప్రాచీనకాలంలో పర్వతాలకు రెక్కలుండేవట. ఆ రెక్కలతో అవి ఎగురుతూ అటూ ఇటూ తిరుగుతూ ఉండేవి. అవి ఎప్పుడు ఎవరి నెత్తిన వచ్చి పడతాయోనని అందరూ తీవ్ర భయభ్రాంతులకు గురయేవారు. దేవతలకు రాజైన ఇంద్రుడు ఆ ప్రమాదంనుండి అందరినీ కాపాడడానికి తన వజ్రాయుధాన్ని ఉపయోగించి ఎగిరే పర్వతాల రెక్కలను కత్తిరించాడు. అలానే, దత్తప్రభువు మాట్లాడే ఆ ఒక్కమాట ప్రపంచంలో మనం పెంచుకున్న మోహమనే పెద్ద పర్వతాలను, ఇంద్రుడు వజ్రాయుధంతో పర్వతాల రెక్కలు బ్రద్దలు కొట్టినట్లుగా, బ్రద్దలు కొడుతుందని ఇక్కడ తాత్పర్యంగా గ్రహించాలి.)

## 54. ప్రవృత్తి నివృత్తి శాఖాద్వయమ్

**ప్రవృత్తి నివృత్తి శాఖా ద్వయమ్,**
**వందే దత్తం వేద వృక్షమ్ ॥** (పల్లవి)

ప్రపంచముతో, తోటి జీవులతో జీవుని వ్యావహారిక సంబంధము ప్రవృత్తి అనబడుతుంది. భగవంతునితో జీవుని ఆధ్యాత్మికమైన సంబంధము నివృత్తి అనబడుతుంది. జీవులకు ప్రవృత్తి-నివృత్తుల సరియైన ఆచరణ విధానము తెలియకపోవడం వలన దత్త భగవానుడు ఈ రెండిటి యొక్క జ్ఞానపూర్వకమైన ఆచరణను సాధకులకు బోధిస్తున్నాడు. దత్త భగవానుడే వేదవృక్షమైతే ప్రవృత్తి అనబడే ప్రాపంచిక జీవనము, నివృత్తి అనబడే ఆధ్యాత్మిక జీవనమనే రెండు మార్గములూ ఆ దత్తుడనే వేదవృక్షము యొక్క రెండు జ్ఞానశాఖలుగా భావించాలి. అట్టి జ్ఞానశాఖలు కలిగిన వేదవృక్షమైన శ్రీ దత్తాత్రేయస్వామికి భక్తితో నమస్కరిస్తున్నాను.

**ప్రవృత్తౌ ధర్మ ఏవ తవ కామ్యః,**
**నివృత్తౌ తవ కామ్య ఏవ ధర్మః ॥**

ప్రవృత్తి మార్గము లోక వ్యవహారమునకు సంబంధించిన అంశము. ప్రవృత్తి మార్గములో అధర్మము కంటె ధర్మము ఎల్లపుడూ గొప్పది. అధర్మాన్ని అనుసరిస్తే

పాపము కలిగి, తద్వారా దుఃఖరూపమైన నరకము ప్రాప్తించును. ధర్మాన్ని అనుసరిస్తే పుణ్యఫలమైన స్వర్గము కలుగడమే కాక భగవంతుడు ప్రీతినొందుతాడు. కావున ప్రవృత్తి మార్గములో మానవులందరు తమకు విహితమైన ధర్మములను యథావిధిగా ఆచరించాలని నీవు (దత్తాత్రేయ స్వామి) మాయందు వాత్సల్యముతో కోరుకుంటావు. నివృత్తి మార్గము ఆధ్యాత్మిక జ్ఞానమునకు, భగవంతునికి సంబంధించినది. ఈ మార్గములో ధర్మము కన్నా అట్టి ధర్మవ్యవస్థను ఏర్పరిచిన భగవంతుడు గొప్పవాడు. ఎందువలననగా భగవంతుడు తన సంకల్పముతో ఎట్టి కార్యమును చేసినా, జీవులకు ఎటువంటి ఆదేశమిచ్చినా అదే జీవులందరకు ఆచరణరూపమైన ధర్మముగా పరిణమిస్తుంది.

**ప్రవృత్తి రధర్మోపరి స ధర్మో,**
**నివృత్తి రస్యోపరి పరమాత్మా ॥**

ప్రవృత్తి మార్గమైన ప్రాపంచిక జీవితములో ధర్మము శ్రేష్టమైతే, నివృత్తి మార్గమైన ఆధ్యాత్మిక జీవితములో అట్టి ధర్మము కన్ననూ సృష్టికర్తయైన పరమాత్మయే పరమ శ్రేష్ఠుడు.

**ప్రవృత్తి రుర్వ్యాం నిర్మిత మూలమ్,**
**నివృత్తి రాకాశగ సౌధాగ్రమ్ ॥**

ఆకాశాన్ని తాకే పెద్ద పెద్ద భవనాలకు ఆధారమైనట్టి లోతైన పునాదులు భూమిలో నిర్మింపబడి ఉన్నా, అవి బయటకు కనబడవు. ప్రవృత్తికి సంబంధించిన జీవుల ప్రాపంచిక జీవనము బయటకు కనబడని అట్టి భవనపు పునాదుల వంటిది. నివృత్తికి సంబంధించిన జీవుల ఆధ్యాత్మిక జీవనము అవే పునాదులపై నిర్మించిన భవనము యొక్క, చివరి అంతస్తు (ఇది కూడా కంటికి కనబడనిది) వంటిది. కావున పునాది లేనిదే భవనము లేనట్లుగ వ్యావహారికమైన ప్రవృత్తి లేనిదే ఆధ్యాత్మికమైన నివృత్తి కలుగదు.

# 55. దయామయ శ్రీ దత్తాత్రేయ!

**దయామయ శ్రీ దత్తాత్రేయ!**
**జ్ఞానం భక్తిం సేవాం దేహి ॥** (పల్లవి)

మూర్తీభవించిన దయాస్వరూపమా, శ్రీ దత్తాత్రేయా! నీ అనుగ్రహము పొందడం కొరకై నీ కళ్యాణ గుణాలను తెలిపే, నివృత్తి రూపమైన ఆధ్యాత్మిక జ్ఞానమును (జ్ఞానయోగము), అట్టి జ్ఞానమును పొందడం ద్వారా నీయందు ఆకర్షణను పెంపొందించే భక్తిని (భక్తియోగము), మరియు ఈ రెండిటి (జ్ఞానయోగము, భక్తియోగము) యొక్క సమన్వయరూపమైన, కర్మ సంన్యాసము-కర్మఫలత్యాగములనే అంశములతో కూడిన క్రియాత్మకమైన నీ సేవను (క్రియాయోగము) నాయందు దయతో ప్రసాదించుము.

**జ్ఞాతా జీవో దేవో న ఖలు,**
**పరా ప్రకృతి రితి గీయతే కిల ॥**

తెలియబడేవాడు దేవుడు, తెలుసుకునేవాడు జీవుడు (త్రిపుటి తత్త్వంలో జ్ఞేయము-జ్ఞానము-జ్ఞాత అని మూడు అంశములు ఉంటాయి). తెలియబడేవాడు వేరు, ఆ తత్త్వాన్ని తెలుసుకునేవాడు వేరు. ఎన్నడూ జీవుడు తెలుసుకోదగిన పరమాత్మ తత్త్వము (జ్ఞేయము) కాలేడు, వాడు భగవంతుని గురించి తెలుసుకునేవాడు (జ్ఞాత) మాత్రమే. జీవుడు 'పరాప్రకృతి' అనే పేరుతో పిలవబడతాడని, అద్భుతమైన భగవంతుని సృష్టిలో ఈ జీవుడే అత్యుత్తమ భాగమని శ్రీమద్భగవద్గీతలో చెప్పబడింది. జీవుడే 'పరాప్రకృతి' గా పిలవబడతాడు.

**జ్ఞానం మార్గో జ్ఞాన భక్త్యా,**
**కర్మ చ ఫలిత త్యాగో భవతి ॥**

భగవంతుని పొందడానికి జీవునికి ఉన్న ఏకైక మార్గమే జ్ఞానయోగము. భక్తి, జ్ఞానములతో కూడిన అట్టి మార్గము ననుసరించి భగవత్ప్రీతికరమైన సేవయు (కర్మ సంన్యాసము), తను చేసిన పని ద్వారా ఆర్జించిన ఫలములను భగవంతుని కొరకై త్యాగము చేయుటయే కర్మయోగముగా తెలుసుకోవాలి.

**జ్ఞేయమనూహ్యం సోపాధికం తు,**
**సేవ్యం నృణాం నరావతారి ॥**

అనూహ్యమైన పరబ్రహ్మమే జీవులందరికీ తెలుసుకోదగిన లక్ష్యము (జ్ఞేయము). అయితే, స్వరూప రహితమైన అట్టి అనూహ్య పరబ్రహ్మము మానవ శరీరమనే ఉపాధిని ధరించి మన ముందుకు వచ్చినపుడే మానవులమైన మనం ఆ పరబ్రహ్మమును చక్కగా సేవించుకొనడం వీలవుతుంది. సమస్త జీవులకు అటువంటి సేవాభాగ్యాన్ని అనుగ్రహించడానికై ఒకానొక శరీరోపాధిని ధరించి మన ముందుకు వచ్చిన అనూహ్య పరబ్రహ్మ తత్త్వమే నరావతారమని గుర్తించాలి.

## 56. దత్తాత్రేయాదన్యత్ తుచ్ఛమ్

**దత్తాత్రేయా దన్యత్ తుచ్ఛమ్**
**దత్తాత్రేయా దన్యదసత్యమ్ ॥** (పల్లవి)

ఈ సమస్త సృష్టిలో దత్తాత్రేయ స్వామి కంటె భిన్నమైన ఏ వస్తువైననూ, అది ఎంత గొప్పదైననూ అతి నీచమైనదిగనే పరిగణించాలి. జీవుడు సృష్టిలో భాగం కనుక తన కంటె ఉత్కృష్టమైన, బుద్ధి అతిశయంతో కూడిన శరీరధారులను చూసినపుడు వారిని సద్గురువులగనో, దైవస్వరూపముగనో భావించి భ్రాంతి చెందుట సాధారణ విషయము. అయితే, పరమాత్మయైన స్వామి కంటె ఇతరమైన సృష్టిలోని ఏ భాగము కూడ నిత్యమైన, సత్యమైన, శుద్ధమైన, సంపూర్ణమైన, త్రికాల పరబ్రహ్మ స్వరూపము ఎన్నటికీ కానేరదని విచక్షణనుపయోగించి తెలుసుకోవడమే సాధకుని కర్తవ్యము. కావున అన్యమైన వస్తువు మరియు అన్యుడైన జీవుడు దత్తుడు కాడు కావున తుచ్ఛము మరియు అసత్యము. కానీ దత్తుడు ఒక జీవునిలో లీనమై బ్రహ్మాది తేజోరూప జీవ-అవతారములుగ లేక రామకృష్ణాది మనుష్యరూప-జీవ-అవతారములుగ వచ్చినపుడు అట్టి అవతారములు మాత్రము సాక్షాత్తు దత్తుడే అగును. అవి తుచ్ఛము మరియు అసత్యము కావు.

**జాటజూట ముఖ లోచన షట్కమ్,**
**తర్క జటిల షట్ శాస్త్ర జ్ఞానమ్ ॥**

సంక్లిష్టమై, జడలు కట్టినటువంటి కేశముల కల మూడు ముఖములతో ప్రకాశించే శ్రీ దత్తాత్రేయ స్వామి యొక్క ఆరు నేత్రములు, సంక్లిష్టమై, జటిలమైన

తర్కముతో కలసిన, ఆధ్యాత్మిక జ్ఞానముతో కూడిన పవిత్రములైన ఆరు వేదాంగములను (శిక్షా–వ్యాకరణము–ఛందస్సు–నిరుక్తము–జ్యోతిషము–కల్పము) సూచిస్తున్నవి. స్వామియొక్క దివ్యశరీరంలో ఉత్తమాంగమైన శిరస్సు మరియు ముఖము నిశ్చయాత్మికమైన బుద్ధికి లేక జ్ఞానయోగమునకు స్థానముగా తెలుసుకోవాలి. (దత్తాత్రేయస్వామి దివ్యస్వరూపమునకు తాత్త్వికమైన వివరణ).

**కాషాయాంబర రాగో వర్ణః,**
**పక్వభక్తి రనురాగో హృదయమ్ ॥**

హృదయము యొక్క వర్ణము అనురాగము (అనగా రాగము లేక ఎరుపును అనుసరించిన ప్రేమ). కాషాయవస్త్రము కూడా ఎఱ్ఱని వర్ణములో ఉంటుంది. ఎరుపు రంగు అనురాగమునకు ప్రతీక. దత్తాత్రేయ స్వామి మేనిపై ధరించే కాషాయవస్త్రము భక్తికి, ప్రేమకు నెలవైన హృదయము లేదా మనస్సులను సూచిస్తుంది. స్వామిపై భక్తి పరిపక్వమైనపుడు జీవునికి హృదయమందు అనురాగం కలుగుతుంది. హృదయము లేక మనస్సునందే జీవుని భక్తి లేక ప్రేమ నెలకొని ఉండును. ఇదే భక్తియోగమునకు స్థానము.

**పాదుకే చ తవ వదతః కర్మ చ,**
**ఫలిత త్యాగం కర్మ యోగమ్ ॥**

ముందు తెలుసుకున్న జ్ఞాన–భక్తియోగ స్థానముల తరువాత వరుసలో కర్మయోగ స్థానము వస్తుంది. నీవు (దత్తాత్రేయ స్వామి) ధరించే రెండు పాదుకలు క్రియాత్మకమైన కర్మయోగమును సూచిస్తాయి. రెంటిలో ఒక పాదుక, సద్గురురూపంలో వచ్చిన నరావతారము యొక్క సేవ చేసుకొనడమును లేక 'కర్మ సంన్యాసము' ను సూచిస్తుంది. మరియొక పాదుక, భక్తులు తమ తమ కర్మల ద్వారా ఆర్జించిన ధనము యొక్క త్యాగమును లేక 'కర్మ ఫల త్యాగము' ను సూచిస్తుంది. ఇప్పటివరకు ఇచ్చిన వివరణ సమన్వయం చేసుకున్నట్లయితే, బుద్ధికి సంబంధించిన జ్ఞానయోగము, హృదయమునకు (మనస్సు) సంబంధించిన భక్తియోగము మరియు క్రియాత్మకమైన కర్మయోగములే శ్రీ దత్తాత్రేయుని సంపూర్ణ స్వరూపమని తెలుసుకోవాలి. వరుసగా అద్వైత, విశిష్టాద్వైత, ద్వైతసిద్ధాంతముల వ్యవస్థాపకులైన శ్రీ శంకరాచార్యులు (శివుడు), శ్రీ రామానుజాచార్యులు (విష్ణువు), శ్రీమధ్వాచార్యుల (బ్రహ్మ) కాలక్రమమువలె ప్రవృత్తి–నివృత్తి మార్గములకుపకరించే జ్ఞాన–భక్తి–కర్మయోగములను శ్రీదత్తాత్రేయ స్వామి యొక్క సంపూర్ణ స్వరూపము సమన్వయం చేస్తూ జీవులకు కర్తవ్యమును బోధిస్తోంది. జ్ఞాన–

భక్తి–కర్మయోగములే త్రిమూర్తి రూపములైన శంకర–రామానుజ–మధ్వాచార్యుల త్రిమత సిద్ధాంత సారముగా గ్రహించాలి.

## 57. తవ కరుణైవ హి సర్వం దత్త!

**తవ కరుణైవ హి సర్వం దత్త!**
**తస్యాః పరమస్తి న కించిత్తు ॥** (పల్లవి)

ఓ దత్తప్రభూ! నీ కరుణయే సమస్తము. నీ కరుణను మించి పొందదగిన గొప్ప వస్తువేదీ లేదు. నీ కరుణను పొందిన జీవుడు ఈ సృష్టిలోని సమస్తమునూ పొందినట్లే.

**కరోమ్యహమితి సోఽహంకారః**
**తవ కోపాంతో నాశయితవ్యః ॥**

ఎపుడైతే జీవుడు నాకు సంబంధించిన సమస్త కార్యములను నేనే చేస్తున్నాను, అన్నిటికినీ నేనే కర్తను అని అనుకుంటాడో, అట్టి భావనయే 'అహంకారం' అనబడుతుంది. దత్తా! అటువంటి జీవుని చూచి కోపోద్రిక్తుడవై నీవు ఆ జీవునిలోని అహంకారమును నశింపచేసెదవు. తాత్పర్యమేమంటే, జీవుడు అజ్ఞానంతో పెంపొందించుకున్న అట్టి అహంకారాన్ని చివరికి భగవంతుడే వచ్చి స్వయంగా నాశనం చేయడానికి ముందే, జ్ఞాన విచక్షణతో, నాశనం చేసుకోగలగాలి.

**లౌకిక మమకారో న హి బాధ్యః**
**స ఏవ యత్ త్వయి సమర్పణీయః ॥**

ప్రాపంచిక బంధాల పట్ల జీవునికి కలిగే మహా మోహమును అంతమొందించే ప్రయత్నం చేయవలసిన శ్రమ లేదు ఎందుకంటే, అదే వ్యామోహమును ప్రపంచంవైపు గాక నీవైపు (దత్తుని వైపు) త్రిప్పగలిగితే చాలును.

(తనలో కలిగే అహంకారాన్ని జీవుడు నాశనం చేయగలగాలి, లేకుంటే భగవంతునికి అది కోపాన్ని కలిగిస్తుంది. కాని, అహంకారములాగా మోహమును నాశనం చేసే అవసరం లేదు. సంపూర్ణంగా ఆ మోహాన్ని భగవంతుని వైపు మరలిస్తే చాలు. కాబట్టి వ్యామోహాన్ని నశింపచేయక దాని యొక్క లక్ష్యాన్ని మారిస్తే మాత్రం సరిపోతుందని భావము.)

**త్వదయన గమ్యౌ బిల్హణ తపసోః**
**విచారణీయౌ వినిమయ పూర్వమ్ ॥**

కవి బిల్హణుడు, తపస్వియైన ఋషి తమ తమ మార్గములను, లక్ష్యములను పరస్పరం మార్చుకున్నారు కదా, అలా మార్చుకోవడానికి ముందు అసలేం జరిగిందో ఆలోచించి సరిగా తెలుసుకోగలగితేనే నిన్ను (దత్తుణ్ణి) పొందింపచేసే భక్తియోగం యొక్క విశిష్టత స్పష్టమవుతుంది.

(బిల్హణకవి ఒక అడవిలో నడుస్తూ తన ప్రియురాలైన 'యామినీ పూర్ణ తిలక' యొక్క ప్రేమ భావనలలో నిండా మునిగిపోయి ఉంటాడు. అలా నడుస్తుండగా, అక్కడ భగవత్సాక్షాత్కారం కోసం అతి కఠోరమైన తపస్సు చేస్తున్న ఒక ఋషికి, బిల్హణుని కాలు తగులుతుంది. ఈ విషయం బిల్హణుడికి తెలియదు. ఈ చర్య వలన ఆ ఋషికి మహా క్రోధం కలిగి బిల్హణుని శపించబోతాడు. అపుడు బిల్హణుడు ఇలా అడుగుతాడు – 'స్వామీ, నేను నా ప్రియురాలి మోహంలో మునిగిపోయి నా చుట్టుప్రక్కల ఏం జరుగుతోందో కూడా తెలియని పరిస్థితిలో వెడుతున్నాను. మరి భగవత్సాక్షాత్కారం కోసం తీవ్రతపస్సులో మునిగి బాహ్యస్మృతినే కోల్పోయిన మీకు నా కాలిస్పర్శ ఎలా తెలిసింది?' ఈ ప్రశ్నతో ఆ ఋషి దిగ్భ్రాంతి చెంది బిల్హణుని ప్రేమమార్గము సరియైనదే కాని అతని లక్ష్యము సరియైనది కాదని తెలుసుకుంటాడు. ఇంకా ఆలోచించి ఆ ఋషి తన లక్ష్యము సరైనదే కాని సాధనా మార్గము సరైనది కాదని కూడ తెలుసుకుంటాడు. అపుడు ఆ ఋషి తమ తమ లక్ష్యములను, మార్గములను పరస్పరం మార్చుకొందామని బిల్హణునికి ప్రతిపాదిస్తాడు. పర్యవసానంగా బిల్హణుడు 'లీలాశుకుడ' నే క్రొత్త పేరుతో మహాత్ముడై పిలువబడతాడు. ఆ లీలాశుకుడే అతి సుందరమైన, అతి భావగర్భితమైన **'శ్రీకృష్ణ కర్ణామృతమ్'** అనే భక్తి కావ్యాన్ని తరువాత రచిస్తాడు.)

## 58. కాషాయ చేల! కపర్ద కాల!

**కాషాయ చేల! కపర్ద కాల!**
**నతోఽస్మి దత్త! కరుణాచిత్త!** (పల్లవి)

ఓ కాషాయ వస్త్రము ధరించినవాడా! ఓ శిరస్సుపై నల్లనైన జటాజూటము కలిగినవాడా! ఓ కరుణారస హృదయుడా! హే దత్తా! నీకు వినయంతో ప్రణమిల్లుతున్నాను.

## సువచన గీత జ్ఞాన భక్త్యా
## క్రియా ఫలాశా వేశ్యాభక్తిః ॥

నింద్యమైన వేశ్యాభక్తియే వ్యభిచార భక్తిగా చెప్పబడుతుంది. ద్రవ్యరూపంగా ఖర్చు పెట్టక, క్రియాయోగ రహితంగా (సంభూతి ఉపాసనా రహితంగా), కేవలం భక్తి, జ్ఞానములతో కూడిన పాటలు పాడి, భజనలు చేసి స్వామినుండి భక్తుడు ద్రవ్యరూపమైన ఫలములను రాబట్టాలని ఆశించడమే వేశ్యాభక్తిగా తెలుసుకోవాలి. ఒక వేశ్య కూడ చాలా తెలివిగా మాట్లాడి, తియ్యగా ప్రేమ పాటలు పాడి విటులనుండి ద్రవ్యరూపమైన డబ్బును ఆశిస్తుంది.

## క్రియా ఫలాభ్యాం క్రియా ఫలాని
## క్రయ విక్రయతా వైశ్యభక్తిః ॥

క్రియారూపమైన భక్తితో స్వామికి తనకున్నది సమర్పించి ఆయన నుండి క్రియారూపమైన ఫలములను ఆశించడమే వైశ్యభక్తి లేక వ్యాపారభక్తి. ఇది వేశ్యాభక్తికన్నా కొంత నయము. ఎందుకంటే, ఒక వ్యాపారి ద్రవ్యరూపమైన డబ్బును తీసుకొని బదులుగా మనకు కావలసిన ద్రవ్యరూపమైన వస్తువునిచ్చినట్లుగా భక్తుడు తనకు కావలసిన ఫలమును పొందుటకై కొంత ద్రవ్యమును ఖర్చు చేసి తద్వారా భగవంతుని నుండి ద్రవ్యరూపమైన ప్రతిఫలమును ఆశిస్తాడు. ఇటువంటి వైశ్య భక్తి క్రయ-విక్రయ రూపమైన వ్యాపారము కన్న వేరొకటి కాదు.

## సంతానార్థం క్రియా ఫలాని
## వినా ఫలం యదపత్య భక్తిః ॥

తల్లిదండ్రులు తమ పిల్లలనుండి ఏమీ ఆశించక, నిష్కారణమైన ప్రేమతో సర్వస్వం సమర్పించినట్లుగా భగవంతుని నుండి ఏమీ ఆశించక అట్టి నిష్కారణ భక్తిని కలిగియుండటమే అపత్యభక్తి అనబడుతుంది. త్రివిధ భక్తి రూపాలలో ఇదే అత్యుత్తమమైన అతి విశిష్టమైన భక్తి. తమ పిల్లలకిచ్చేది భవిష్యత్తులో తమకేదో రూపంలో తప్పకుండా తిరిగి వస్తుందనే ప్రతిఫలాశ లేకుండగా, నిష్కారణంగా వారికి ప్రేమతో సేవ చేసి, కష్టపడి సంపాదించిన సర్వస్వమూ తల్లిదండ్రులు సమర్పించినట్లుగా, భక్తుడు భగవంతుని నుండి ఏ ప్రతిఫలమునూ తిరిగి ఆశించక కర్మ సంన్యాసము (స్వామికి తన యోగ్యతననుసరించి సేవ చేయడం), కర్మ ఫల త్యాగములను (స్వామికి తన కర్మ

ద్వారా సంపాదించిన ధనం సమర్పించడం) క్రియాయోగంతో, సంపూర్ణంగా స్వామికి నివేదించడమే అపత్యభక్తిగా పిలువబడుతుంది.

## 59. హే దత్త! వైశ్వానరాగ్నే!

**హే దత్త! వైశ్వానరాగ్నే!**
**హోతాఽసి హవనీయ ఏవ** (పల్లవి)

ఓ దత్త! వైశ్వానరాగ్నిగా పిలువబడే క్షుధారూపుడా! హోత అనబడే నీవు అగ్నిలో నేతితో కూడిన అన్నమును సమర్పించే ఋత్విజుడవే కాక వైశ్వానరాగ్ని రూపముతో, నేతితో వండిన అన్నమును స్వీకరించెడి హవనీయము కూడ అవుతున్నావు. అనగా, 'హోత,' 'హవనీయము' అనే రెండు తత్త్వములు కూడ ఒక్కడైన దత్తుడే అగుచున్నాడు.

**ఋగ్వేదస్య ప్రథమ మంత్రమ్,**
**యో వేత్తి స ఖలు యజ్ఞవేత్తా ॥**

వేదములలో మొదటిదైన ఋగ్వేదంలోని మొదటి మంత్రమును, ఎవడైతే సరిగా అర్థం చేసుకుంటాడో అతడే సంపూర్ణ యజ్ఞ ప్రక్రియను సరిగా అర్థం చేసుకున్న వాడిగా చెప్పబడతాడు.

(ఋగ్వేదములోని ***'అగ్నిమీళే పురోహితమ్..., హోతారమ్...'*** అనే మొదటి మంత్రము **'హవనీయమ'**నబడే అగ్నియే హోతయని (హవన కర్తయని) చెబుతోంది. కాని, జడరూపమైన అగ్ని తనే హోత మరియు తనకు తానే ఘృతంతో వండిన అన్నాన్ని సమర్పించుకునే వ్యక్తియో కాలేదు. ఈ సందర్భములో **'అగ్ని'** శబ్దమునకు సరైన అర్థము జడమైన అగ్ని కాజాలదు కావున అట్టి అర్థమును ఇక్కడ గ్రహించరాదు. తన ఉదరమందు వైశ్వానరాగ్నిని కలిగిన, తనకు తానే ఘృతాన్నాన్ని సమర్పించు కొనగలిగిన, స్వతంత్రుడైన, ఆకలిగొన్న, ఋత్విజుడే ఇక్కడ **'అగ్ని'** శబ్ద వాచ్యుడని తెలుసుకోవాలి. భగవంతుడే వైశ్వానరాగ్నిగా ప్రాణులలోని ఆకలి రూపంలో ఉన్నాడని, **'అహం వైశ్వానరో భూత్వా...'** అనే శ్లోకం ద్వారా శ్రీమద్భగవద్గీత కూడ చెబుతోంది)

**ఘృతం ఘృతాన్నం క్షుధా మగ్నిమ్**
**యో వేత్తి స ఖలు యజ్ఞవేత్తా ॥**

ఎవడైతే ఘృతములో (నేతిలో) సంస్కరించబడిన అన్నమునే 'ఘృతము' అంటారని, ఆకలిగొన్న వాని యొక్క క్షుధాగ్నినే 'అగ్ని' అంటారని తెలుసుకుంటాడో వాడే యజ్ఞప్రక్రియ యొక్క సరియైన అర్థమును తెలసికొన్న ఋత్విజుడు లేక పండితుడు అనబడతాడు.

(బుట్టలో ఆపిలు పండ్లను అమ్ముతున్నవాడిని చూచి, 'ఓ ఆపిలు పళ్ళూ' అని పిలిచినట్లుగా ఎక్కువ నేతితో వండిన ఆహారమే ఘృతమని 'లక్షణ'గా లేక 'లాక్షణికము'గా పిలువబడుతుంది. శబ్దము యొక్క ప్రాథమికమైన వాచ్యార్థమును వదలి రెండవదైన వ్యంగ్యార్థమును గ్రహించడమే శాస్త్రంలో 'లక్షణ' అని చెప్పబడినది.)

**పాక సాధనాగ్నిం అన్నసూక్తమ్**
**యో వేత్తి స ఖలు యజ్ఞవేత్తా ॥**

యజ్ఞములో ఆహారం వండుటకు 'భౌతికాగ్ని' లేక 'లౌకికాగ్ని' మరియు 'వైద్యుతాగ్నిగా' పిలువబడే జడమైన అగ్నియే పాక సాధనము అని తెలుసుకోవడమే గాక వేదములోని 'అన్నసూక్తము'ను గూడ సరైన అర్థముతో ఎవడైతే తెలుసుకుంటాడో వాడే ఋత్విజుడు లేక పండితుడు అని పిలువబడుతాడు.

(అన్నసూక్తము **'అన్నం న పరిచక్షీత'** అని ఆహారమును ఒక్క మెతుకు కూడ వృధా చేయరాదని చెప్తుంది. కాబట్టి భగవంతునిచే సృష్టింపబడిన అట్టి విలువైన ఆహారమైన నేతిని, ఆ నేతితో వండబడిన ఆహారమును జడమైన అగ్నిలో కాల్చి నింద్యమైన కర్మకు పాల్పడరాదు. వైశ్వానరాగ్ని లేక దేవతాగ్ని అనబడే **'క్షుధాగ్ని'**లో మాత్రమే అట్టి ఆహారమును కాల్చి (సమర్పించి) హవనము చేయాలి. కట్టెలు, పుల్లల సహాయంతో వెలిగింపబడే జడమైన అగ్నిని, భౌతికాగ్ని లేక లౌకికాగ్ని అంటే, జడమైన విద్యుత్తు ద్వారా ఏర్పడే అగ్నిని వైద్యుతాగ్ని అన్నారు.)

## 60. గాయంత మారక్ష దత్త !

**గాయంత మారక్ష దత్త !**
**గాయత్రి ! తత్ ఛంద ఏవ** ॥ (పల్లవి)

ఓ దత్తా! నీ దివ్యమైన కళ్యాణ గుణములను తన్మయత్వముతో గానం చేసి ప్రార్థించే గాయకుడిని అన్ని విధాలుగా కాపాడుము. ఓ గాయత్రీ! నీవు కేవలం అట్టి

దత్తుని గూర్చి గానం చేయబడే ప్రార్థనల యొక్క ఒక ఛందస్సువి మాత్రమే కద!

(***“తత్సవితుః...”*** అని ఉచ్చరించబడే వైదిక మంత్రము ‘గాయత్రి’ అనే ఒక వైదిక ఛందస్సులో ఉండుట వలన లోకములో గాయత్రీ మంత్రముగా ప్రసిద్ధి చెందినది. కానీ, ***“గాయత్రీ ఛందః, సవితా దేవతా”*** అనే మంత్ర పూర్వన్యాసము ద్వారా గాయత్రి ఒక ఛందస్సు అని పేర్కొనడము, గాయత్రి దేవత అని చెప్పకపోవడము, సవితా అనబడే దత్త పరమాత్మనే ఆ మంత్రాధిష్ఠాన దేవతయని చెప్పడం వలన అట్టి వైదిక మంత్రమునకు ఛందస్సు, దేవతలు ఎవరనేది విశదమయినది.)

**అనూహ్యా లీనః సోపాధిశ్చ**
**సవితా బ్రహ్మా దత్త ఏవ ॥**

జీవుల ఊహలకందని అనూహ్యమైన పరబ్రహ్మము సోపాధికమైన, దివ్యమైన, తేజఃశరీరములో లీనమై ‘బ్రహ్మ’ లేక ‘సవితా’ అని పిలువబడినాడు. **‘షూఙ్- ప్రాణి ప్రసవే’** అనే సంస్కృత ధాతువు నుండి ఏర్పడిన ‘సవితా’ అనే శబ్దమునకు ‘జీవులను ప్రసవించువాడు’ లేక ‘జీవులను సృజించువాడ’ నే అర్థము. అనగా, బ్రహ్మదేవుడైన శ్రీదత్తుడే ఇక్కడ సృష్టికర్తగా చెప్పబడినాడు కాని, మనం దేవతగా తెలసికొన్న గాయత్రి కాదని స్పష్టమయినది.

**సర్వ మతానాం నోహ్యా సామ్యమ్**
**కా వాఽపి భాషా కిమపి మతమ్ ॥**

అనూహ్యుడై, ఉపాధి రహితుడైన భగవంతుడే అన్ని మతములలోను మొట్టమొదటి దేవునిగా చెప్పబడినాడు. ఆ భగవంతుడే వివిధములైన ఉపాధులను ధరించి, వివిధ తేజో రూపములలో అనేకమైన పేర్లతో వచ్చాడని భిన్నమైన మతములు చెబుతాయి. కాబట్టి భాష ఏదైనా, మతమేదైనా అట్టి అనూహ్య పరబ్రహ్మమే ప్రపంచంలోని అన్ని మతములకు సమానము మరియు అదే మొదటి అనూహ్య దైవము.

(అనగా, ఏ మతములోనైనా, ఏ భాషలోనైనా భగవంతుని గూర్చి మధురంగా గానం చేసే ఏ ప్రార్థన అయినా గాయత్రి అనబడుతుంది. మధురమైన పాటలతో భగవంతుని అర్చించే ఓ విధమైన పూజా విధానమునకే ‘గాయత్రి’ అను పేరు తప్ప ఇక్కడ గాయత్రి శబ్దమునకు దేవత అని అర్థము కల్పించరాదు.)

**అలింగ కుల ముని విశ్వామిత్రమ్**
**భగవద్గీతం మంత్ర తత్త్వమ్ ॥**

ప్రతి మంత్రమునకు ప్రత్యేకమైన 'ఋషి-దేవతా-ఛందస్సు' అనే మూడు విషయాలు ఉంటాయి. విశ్వామిత్రుడు గాయత్రీ మంత్రమునకు ఋషిగా చెప్పబడినాడు. 'విశ్వామిత్ర' శబ్దమునకు 'విశ్వ-మిత్రు'డు అని అర్థము. కావున, ఆయన విశ్వములో సమస్త మానవాళికి లింగ, కుల, మత, ప్రాంత, సంస్కృతి భేదం లేకుండా మిత్రుడు లేక స్నేహితుడని తాత్పర్యము. భగవంతుని గూర్చి భక్తితో చేసే ఏ గానమైనా గాయత్రి యనే అనబడుతుంది, ఇదే గాయత్రి మంత్రసారము. అందువలన, గాయత్రి ఏ ఒక్క మతమునకు సంబంధించక సార్వత్రికమై ఉంటుంది.

# 61. బ్రహ్మజ్ఞానీ బ్రాహ్మణో హి

**బ్రహ్మజ్ఞానీ బ్రాహ్మణో హి**
**నేతా బ్రాహ్మణ ఏక దత్తః ॥** (పల్లవి)

పరబ్రహ్మమునకు సంబంధించిన అన్ని ఆధ్యాత్మిక విషయములను తెలిసికొని ఉండడమే గాక సమాజమునకు పరబ్రహ్మ విషయకమైన ఆధ్యాత్మిక జ్ఞానమును బోధించి అట్టి పరబ్రహ్మము వైపు నడిపించేవాడే బ్రాహ్మణుడు. ఏ జీవుడూ పరిపూర్ణముగా అటువంటి బ్రాహ్మణుడు కాలేడు కావున శ్రీదత్తుడే నిజమైన బ్రాహ్మణుడు.

(**'బ్రహ్మ నయతి ఇతి బ్రాహ్మణః'** అని బ్రాహ్మణ శబ్దమునకు నిర్వచనము. సమాజమునకు పరబ్రహ్మ విషయకమైన, వాస్తవికమైన ఆధ్యాత్మిక జ్ఞానమును బోధించి అట్టి పరబ్రహ్మము వైపు నడిపించేవాడే బ్రాహ్మణుడు.)

**భగవాన్ గాయతి గుణ కర్మభిః**
**సృష్టో వర్ణో మయైవేతి ॥**

జీవుల యొక్క సత్త్వ, రజస్తమోగుణములు, వాటి ప్రభావంచే చేయబడే కర్మల ఆధారంగా బ్రాహ్మణాది వర్ణ వ్యవస్థను సృష్టించానని శ్రీమద్భగవద్గీతలో (శ్రీమద్భగవద్గీత అనగా భగవంతునిచే గానం చేయబడినది అని అర్థము) కృష్ణ భగవానుడే స్వయంగా చెప్పాడు.

(*'చాతుర్వర్ణ్యం మయాసృష్టమ్, గుణ కర్మ విభాగశః'* -అని శ్రీమద్భగవద్గీత)

**జన్మని వర్ణే మనుష్య సృష్టే,**
**కర్తా నాఽహమితి చ సుగీతమ్ ॥**

పుట్టుకతో కలిగే వివిధ వర్ణములను తను సృష్టించలేదని అటువంటి జన్మాధారిత వర్ణవ్యవస్థను మానవులే ఏర్పరుచుకున్నారు తప్ప తాను కానని శ్రీకృష్ణ పరమాత్మ గీతలో చెప్పారు.

(***'తస్య కర్తారమపి మాం'*** – అనే శ్లోకపాదము ద్వారా గుణ, కర్మలననుసరించి కలిగే వర్ణవ్యవస్థను తనే సృష్టించానని, ***'విద్ధ్యకర్తారమవ్యయమ్'*** – అనే శ్లోకపాదము ద్వారా రెండవదైన, మానవులు ఏర్పరుచుకున్న కులవ్యవస్థ భగవానుడి వర్ణవ్యవస్థ కంటె ఖచ్చితంగా భిన్నమైనదని పరమాత్మ తెలిపారు. లేకుంటే ఈ రెండు వ్యవస్థలకు పరస్పర విరోధం కలుగుతుంది కద. భగవంతుని వర్ణవ్యవస్థకు, కృత్రిమమైన రెండవ కులవ్యవస్థకు ప్రధాన భేదం ఏమంటే జీవులేర్పరుచుకున్న కులవ్యవస్థ పుట్టుకతోనే ఏర్పడుతోంది. ఇది భగవంతుని వర్ణవ్యవస్థకు పూర్తి విరుద్ధము.)

**గుణ కర్మ జన్మ గుణ కర్మాత్తమ్**
**జన్మ తు నిరర్థకమితి హి సత్యమ్ ॥**

పుట్టుకతో సంక్రమించే కులవ్యవస్థ కూడ గుణ, కర్మలననుసరించే ఏర్పడుతుందని, అట్టి గుణ–కర్మల అనుసారంగానే జీవుడు ఆయా కులాలలో పుడతాడు కావున ఈ కులవ్యవస్థ కూడ సరైనదే కదాయని కొందరు వాదిస్తారు. ఇది వెర్రితనముతో కూడిన వాదము. తర్కరహితంగా అలా వాదించడం వలన గుణ, కర్మల ఆధారంగా పుట్టుకతో వచ్చే కులవ్యవస్థకు సంబంధించి అనేకములైన వాద–ఉపవాదాలు పుడతాయి. ఉదాహరణకు:– నీ వాదం ప్రకారము పుట్టినవారికి అవే గుణకర్మలు ఉంటాయి కావున వారు కూడా మా వాదము క్రిందికే వస్తారు కదా. నీవు చెప్పినట్లు కులవ్యవస్థకు పుట్టుకే ఆధారమన్నట్లయితే, కులములయొక్క గుణ–కర్మలకు విరుద్ధంగా, కొన్ని కులములందు పుట్టిన కొందరు కులాతీతులైన జీవులను గూర్చి వివరించడం ఎన్నడూ సాధ్యం కాదు.

# 62. నిష్కామ కర్మ జనా ద్వివిధమ్

**నిష్కామ కర్మ జనా ద్వివిధమ్,**
**జాతాయ దధతి న తే తు దత్త ॥ (పల్లవి)**

ఆచరణాత్మకమైన ప్రేమయే నిష్కామ కర్మయోగము కావున, అట్టి నిష్కామ కర్మయోగము ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించదు. ఈ కర్మయోగము, సేవ (కర్మ సంన్యాసము) మరియు త్యాగము (కర్మ ఫల త్యాగము) అని రెండు భాగములుగా ఉండును. ఓ దత్తప్రభో! ఈ రెండు విధములైన నిష్కామకర్మను, జీవులు తమ సంతానము కొరకు, వారి వలన ఎటువంటి ప్రయోజనము కలగకపోయినా కూడ, ఇష్ట పూర్వకంగా చేస్తారు తప్ప పరమాత్మవైన నీ కొరకు మాత్రం పొరపాటున కూడ చేయరు.

**అసాధ్యమితి చేత్ సర్వత్రాఽస్తు,**
**ఏకత్ర సాధ్య మయుక్త మేవ ॥**

నరావతారంలో వచ్చిన నీకు (పరమాత్మకు) ప్రతిఫలాన్ని ఆశించకుండా నిష్కామకర్మ రూపమైన అట్టి సేవ మరియు త్యాగము చేయడం అసంభవమని కొందరు జీవులు అంటే, ఒక్క పరమాత్మ సందర్భములోనే కాక అటువంటి అన్ని సందర్భాలలోను ఆ విధమైన నిష్కామ కర్మ చేయడం అసంభవమని వారు అనాలి కద? తమ సంతానం విషయంలో శక్తికి మించిన నిష్కామకర్మను చేసి ఓ వైపు సంభవమని నిరూపిస్తూ, మరోవైపు పరమాత్మ విషయంలో మాత్రం అది అసంభవమంటే అది తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడమే. ఏ క్రియనైతే చేయడం అసంభవమని తీర్మానించామో, అట్టి క్రియ ఒకచోట సంభవమని మరియొక చోట అసంభవమని చెప్పడం ఎలా యుక్తమవుతుంది? కావున కర్మ సంన్యాసము, కర్మఫల త్యాగ రూపమైన నిష్కామకర్మను జీవులకు తమ సంతాన విషయంలో చేయడం సంభవమైతే, పరమాత్మ విషయంలో కూడ చేయడం సంభవమే!

**దయాపి వాచ్యా న తత్త్వవిదా,**
**సర్వం యయాఽఽకర్షణమేవ ॥**

ఓ దత్త! కావున అట్టి నిష్కామతత్త్వమును గ్రహించిన జ్ఞానియైన భక్తుడు కనీసం నీ దయను పొందవలెనని కూడ ప్రార్థించరాదు. ఎందువలనంటే, నీ దయను

పొందినవానికి నీ సృష్టిలో పొందలేని వస్తువేదీ ఉండదు. కావున నీ కళ్యాణగుణముల ద్వారా, నీపై భక్తునికి కలిగే అతి బలమైన ఆకర్షణయే, నీపట్ల ఏర్పడే భక్తికి ఏకైక కారణమై ఉండాలి తప్ప, పై విధముగా కాకూడదు. కర్మ సంన్యాసము, కర్మఫల త్యాగములు చేయడం ద్వారా నిన్ను సేవిస్తూ, 'నాకదిస్తే, నీకిదిస్తా' అని పరస్పరం ఇచ్చి పుచ్చుకునే ధోరణితో, సాటి మానవుల నుండి ఆశించిన విధముగ, నీ దగ్గరనుండి ఏదో స్వార్థ ప్రయోజనం తిరిగి ఆశిస్తే అది భక్తి అనబడదు.

**ఏక దిగ్గతి సత్య ప్రేమ,**
**దాతుం శక్యం కిం న తే తు ॥**

నిజమైన ప్రేమ, ఎపుడూ ఒకవైపు మాత్రమే ప్రయాణం చేయగలిగే వాహనముల మార్గము వంటిది. అయితే, వాహనములు రెండు వైపులా ప్రయాణం చేయగలిగే మార్గము వంటి ప్రేమ, అసత్యమైన 'వైశ్యభక్తి'గా పిలువబడుతుంది. నిజానికి, నీపట్ల (స్వామి పట్ల) జీవుడు సత్యమైన ప్రేమను చూపించినట్లయితే సర్వశక్తిమంతుడవయిన నీకు, అనుగ్రహించడానికి అసంభవమైనదేమున్నది?

## 63. దత్తాత్రేయ! దత్తాత్రేయ!

(శ్రీ దత్తస్వామి వారిలో శ్రీదత్త పరమాత్మ శ్రీశైల పర్వతముపై ఐక్యం కావడానికి పూర్వము, స్వామివారి ఎదుట దత్తుడు తరచూ ప్రత్యక్షమై ఆధ్యాత్మిక జ్ఞానమును చర్చించేవారు. ఆయా సందర్భాలలో, ఆయా జ్ఞాన సంవాదములు ముగిసిన పిమ్మట దత్త భగవానుడు అదృశ్యమయేవారు. అలా దత్తుడు అదృశ్యమైన వెనువెంటనే, ప్రతిసారి, శ్రీ దత్తస్వామి వారు ఆశువుగా తమ మనస్సులో ఒక గీతమును పాడుకొనేవారు. అటువంటి అపూర్వమైన ఆ గీతము ఈరోజు భక్తులందరిపై వాత్సల్యముతో వెల్లడించబడుతోంది!)

**దత్తాత్రేయ! దత్తాత్రేయ!**
**కియన్ను మధు తే నామ వచశ్చ! (పల్లవి)**

ఓ దత్తాత్రేయ ! ఓ దత్తాత్రేయ ! నీ నామమును ఉచ్చరిస్తున్నపుడు ఎంత మధురముగా ఉంటుంది ! నీ వాక్కు కూడ వినడానికి ఎంత మధురముగా ఉంటుంది!

**కోటి కోటి ఘట సుధా పానం ను!**
**కోటి కోటి మహతీ శ్రవణం ను!**

నీ నామమును ఉచ్చరిస్తున్నపుడు, దివ్యమైన అమృతముతో నిండిన కోట్లకొలది ఘటములను సేవిస్తున్న అనుభూతి నాకు కలుగుతోంది కద! నీవు మాట్లాడుతుండగా, కోట్లకొలది మహతీ వీణలు (నారద మహర్షి యొక్క వీణ పేరు మహతి) ఒక్కసారిగా మీటగా వింటున్న అనుభూతి కలుగుతుంది కద!

**కియన్ను రమ్యం తవ సౌందర్యమ్!**
**కోటి కోటి మదనానాం రూపమ్!**

ఎంత ఆకర్షణీయమైనదో కద నీ సౌందర్యము! సుందరాకారుడైన మన్మథుని యొక్క అత్యద్భుతమైన రూపము కోట్లకొలదిగా హెచ్చింపబడి నీ సుందరాకృతి దాల్చినదా అన్నట్లు నాకనిపిస్తుంది.

**కియన్ను తే సౌరభ మామోహః!**
**కోటి కోటి కమలానాం గంధః!**

నీ దివ్యమైన శరీరమునుండి వెలువడే ఆ సుగంధము ఎంత తీవ్రమైన మోహాన్ని కలిగిస్తుందో కద! కోట్లాదిగా తామరపువ్వులు తెచ్చి ఒకచోట రాశిపోస్తే అవి ఎంత సుగంధమును ఒక్కసారిగా వెదజల్లుతాయో అంత సుగంధమును నీ దివ్యశరీరము వెదజల్లుతోందని నాకనిపిస్తోంది.

# 64. కేవల శబ్దో దేవతా కిమ్?

**కేవల శబ్దో దేవతా కిమ్?**
**జ్ఞాన భక్త్యా సేవా హి దత్త! (పల్లవి)**

ఓ దత్త ! కేవలము శబ్దోచ్చారణ ద్వారా ఏర్పడే ధ్వనియే దైవికమా (శబ్ద ధ్వనియే దేవతయా)? కాదు! వస్తుతః, జ్ఞానము, భక్తి మరియు సేవతో కూడిన త్యాగమే దైవికము అనబడుతుంది.

(పూర్వ మీమాంసకులు ధ్వనితో కూడిన శబ్దమే దేవతా స్వరూపమని అంటారు. కాని, శబ్దము యొక్క అర్థమునకు లేక ఆ అర్థజ్ఞానమునకు ప్రాధాన్యమునివ్వక పోవడం

చేత, ఆ అర్థజ్ఞానము లేకుండుట చేతనే భగవంతుని యందు కలిగే భక్తి, తద్వారా సమర్పణ బుద్ధితో చేయగలిగే సేవ (కర్మసంన్యాసము) మరియు త్యాగములు (కర్మ ఫల త్యాగము) కూడ కలుగవు. ఎందుకంటే, జ్ఞానము, భక్తి, సేవలు ఒకదాని తరువాత మరొకటి వరుసగా సంభవించును. తాము ఊహించుకున్న యజ్ఞాంగములుగా పిలిచే సేవ, త్యాగములనే సాధనగా పిలుస్తూ అట్టి కర్మకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తారు. కాని, వేదము ద్వారా బోధింపబడే సరియైన శబ్దార్థజ్ఞానము చేతనే సేవ, త్యాగములతో కూడిన కర్మయోగము కలుగును.)

**స్ఫటికే భిన్నే శబ్ద మాత్రాత్,**
**విజ్ఞాన మతం వివృణోతి ఖలు ॥**

ఒక ప్రత్యేకమైన మంత్రశబ్దమును ఉచ్చరించగా పుట్టే ధ్వని వలన స్ఫటికము పగిలిపోతే, అట్టి సంఘటన కంటితో తెలుసుకొనగలిగే, ఒక వైజ్ఞానికమైన విషయమవుతోంది తప్ప స్ఫటికమును పగులగొట్టే ఆ శబ్ధధ్వనిలో ఎటువంటి దైవశక్తీ లేదు. వైజ్ఞానికముగా, ఒక ప్రత్యేకమైన పౌనఃపున్యములో ఏర్పడే శబ్దశక్తియే అటువంటి ఏ క్రియలనైనా చేయగలదు.

**అనన్య భిన్నే భావ భక్తిః,**
**కేవల నిష్ఠా జ్ఞాన జన్యా ॥**

ఒకవేళ, ఓ మహా భక్తుడు ఉచ్చరించగా ఏర్పడిన శబ్దధ్వని వలన స్ఫటికము పగిలితే, దానికి ఆ భక్తుని యొక్క భక్తితో కూడిన వైదిక శబ్దార్థ జ్ఞానము కారణమవుతుంది. అనగా, ఆ భక్తునికి భగవంతుని పట్ల ఏర్పడిన భక్తిభావము, అట్టి భక్తిభావమునకు కారణమైన ఆ శబ్దార్థజ్ఞానము, అన్నిటికి కారణమైన భగవదనుగ్రహమే స్ఫటికము పగలడానికి కారణమవుతోంది. కావున, ఆ విధముగ కొన్ని ప్రత్యేకమైన సందర్భములలో మాత్రమే జరుగుతుంది.

**అంధ పఠితం వేదం త్యజంతు,**
**జ్ఞాన బోధం విచారయంతు ॥**

అందుచేత, దయచేసి పవిత్ర వేదము యొక్క గుడ్డి పారాయణాన్ని వదలివేయండి. పవిత్ర వేదము బోధించిన జ్ఞానము (జ్ఞానయోగము), ఆ జ్ఞానము ద్వారా కలిగే భక్తి (భక్తియోగము), ఈ రెండింటి ద్వారా కలిగే సేవలను (కర్మయోగము)

గూర్చి విచారణ చేయండి. కేవలం సేవ మాత్రమే దైవికమైన ఫలాలను అందించి నరావతారంలో వచ్చిన పరమాత్మ దగ్గరకు చేరుస్తుంది.

(మహర్షులు **'సాంగో వేదోఽధ్యేయో జ్ఞేయశ్చ'** అని ఆరు అంగములతో కూడిన పవిత్ర వేదమును అధ్యయనము చేసి చక్కగా తెలుసుకోవాలని చెప్తారు. వేద శబ్దానికి 'జ్ఞానము' అని అర్థము (**విదుల్ – జ్ఞానే**). అధ్యయనమన్నా (అధి+అయనమ్) జ్ఞానమనే అర్థము. పైన ఉదహరించిన వేదవాక్యములోనున్న 'జ్ఞేయ' శబ్దము తెలుసుకోవలసిన విషయమును స్పష్టము చేస్తోంది. కాబట్టి, తెలుసుకొని ఆచరణలో పెట్టగలిగే జ్ఞానమే పరమ ప్రధానము తప్ప మీమాంసకులచే ప్రచారము చేయబడిన, జడమైన, ఒట్టి శబ్దశక్తి కానే కాదు. శబ్దమే దేవత – 'శబ్ద మాత్ర దేవతా,' అని పూర్వ మీమాంసకులు ప్రచారం చేశారు.)

## 65. ఏకతో దత్త! గీతాసారః

**ఏకతో దత్త! గీతాసారః,**
**ప్రేమోభయతో వాణిజ్యం హి ॥ (పల్లవి)**

ఓ దత్తప్రభో! అవతలి వారినుండి ఏమీ ఆశించకుండ, తమ వైపు నుండి ప్రదర్శించే ప్రేమయే నిజమైన ప్రేమయని గీతాసారము. అవతలివారి నుండి కూడ ప్రేమను ఆశిస్తే అది ప్రేమ కాదు, వాణిజ్యమే అవుతుంది. అటువంటి వాణిజ్య రూపమైన ప్రేమ 'వైశ్యభక్తి' అని పిలువబడుతుంది.

**ఉన్మత్తానుగ ఏకోపమా,**
**రాజకీయ చలచిత్ర నటస్య ॥**

తన ఆరాధ్య చలనచిత్ర కథా నాయకుని పట్లనో, తన ఆరాధ్య రాజకీయ నాయకుని పట్లనో ఒక పిచ్చి అభిమాని చూపించే ప్రేమయే, ఒకవైపు నుండి మాత్రమే ప్రదర్శించే నిజమైన ప్రేమకు తులనాత్మకమైన ఉదాహరణము. ఈ సమస్త ప్రపంచములో అటువంటి తులనాత్మకమైన ఉదాహరణము ఇది ఒకటే ఉన్నది.

**పశ్యేఽపశ్యే ధనక్రియాభ్యామ్,**
**కేవల మాకర్షణ మన్యతః ॥**

అవతలి వైపువారు గమనించినా, గమనించకపోయినా, నిజమైన ప్రేమికుడు సేవ–త్యాగములతో కూడిన ఆచరణాత్మకమైన ప్రేమతో వారిని ప్రేమిస్తాడు. అవతలి

వైపునుండి ఏమీ ఆశించకుండ, వారినుండి ఏర్పడే ఆకర్షణ వలన మాత్రమే నిజమైన ప్రేమ కలుగుతుంది.

(సేవ లేక సంన్యాసము 'కర్మ సంన్యాసము' అని, త్యాగము 'కర్మఫల త్యాగము' అని అనబడతాయి. ఇదే నిష్కామ కర్మయోగముగా చెప్పబడుతుంది. ఈ ఆచరణాత్మకమైన భక్తి ద్వారానే భగవంతుని పట్ల మనకున్న నిజమైన ప్రేమను వ్యక్తీకరించడం సాధ్యమవుతుంది.)

**ప్రాణత్యాగః క్రియతే మృతే,**
**ధన కలహే సతి కుటుంబినాం తు ॥**

తను మెచ్చిన చలనచిత్ర కథా నాయకుడో, రాజకీయ నాయకుడో మృతి చెందగా ఆ దుఃఖంతో, ఒక పిచ్చి అభిమాని, తన ప్రాణాన్ని కూడ తీసుకునే హడావిడిలో ఉంటే, ఆ మృతి చెందినవాని కుటుంబ సభ్యులు మాత్రం వాడికి అంత్యక్రియలు చేసి శ్మశానము నుండి తిరిగి వస్తూనే, మృతి చెందినవాని డబ్బులో తమ తమ వాటాల కోసం గొడవపడే హడావిడిలో ఉంటారు!

# 66. దత్త గుర్వష్టకమ్

**గురూణాం గురోర్దత్త దేవస్య సాక్షాత్**
**మహాజ్ఞాన వారాశి రూపస్య రమ్యే ।**
**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥1॥**

సాక్షాత్తూ అనంత ఆధ్యాత్మిక జ్ఞాన సముద్రమైనటువంటి, గురువులకే గురువై, సద్గురువైనటువంటి శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**త్రిమూర్తి స్వరూపస్య దత్తాహ్వయస్య**
**త్రిలోకాది మధ్యాన్తిమ స్థాన హేతోః ।**

**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥2॥**

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఏక త్రిమూర్తి స్వరూపమైన, ముల్లోకముల యొక్క ఆది, మధ్య, అంతములకు మూలమైన, సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**నివృత్తి ప్రవృత్తి ప్రబోధ ప్రమాణ-**
**ప్రకాశార్థ సంన్ధాన దత్త ద్విజస్య ।**
**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥3॥**

లోకముతో మన సంబంధ రూపమైన ప్రవృత్తి, పరమాత్మతో మనకు సంబంధము కలిగించే నివృత్తి మార్గములను బోధిస్తూ, తదనుగుణంగా వేదములనుండి సరియైన సందర్భాలను ప్రమాణ సహితంగా ఉటంకిస్తూ, తన బోధలకును వేదమునకును అనుసంధానము చేస్తున్న, సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**సముద్ధర్తు మస్మాన్ సమేతస్య భూయో**
**నరాకార మాశ్రిత్య దత్తస్య భూమౌ ।**
**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥4॥**

అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న మానవులనుద్ధరించడానికై పరమ కారుణ్యంతో నరావతారంలో ఈ భూమిపై పదే పదే అవతరిస్తున్న, సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**త్రిదేవాత్మనో దత్తనామ్నో మహర్షేః**
**శ్రుతిస్మార్త విజ్ఞాన సిద్ధాన్త కర్తుః ।**

**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥5॥**

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంతర్యామి రూపంగా వ్యాపించి, ఎవరైతే వేదములకూ, స్మృతులకూ, అలాగే ఆధునిక విజ్ఞానమునకూ సమన్వయం చేసి పరిపూర్ణ సిద్ధాంతాన్ని స్థాపించారో, అట్టి మహర్షియూ సద్గురువూయైన, శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**పవిత్రానసూయాఽత్రిపుత్రస్య రక్షాఽఽ**
**శ్రితస్యాఽభితో ధేను- ధర్మ-శ్వవేదైః।**
**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥ ॥6॥**

పరమ పవిత్రులయిన అనసూయా మాత, అత్రి మహర్షుల పుత్రుడయినట్టి, గోరూపము ధరించిన ధర్మము, శునక రూపమును ధరించినటువంటి వేదములే రక్షణ కొరకు తనను ఆశ్రయించినటువంటి, సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**మహాబ్రహ్మతేజోభిరత్యుజ్జ్వలస్య**
**సుకాషాయ చేలస్య దత్తోత్తమస్య।**
**గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ? ॥7॥**

చక్కటి కాషాయవస్త్రమును ధరించి, అతి గొప్పదైన బ్రహ్మతేజస్సుతో జాజ్జ్వల్యమానంగా ప్రకాశమును వెదజల్లుతున్న, మహనీయుడైన, సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

**సువేదాంత వర్షాంత దత్తాఽమ్బుదస్య**
**క్వచిత్ విద్యుదాఘాత సిద్ధాంత భాసః।**

గురోరంఘ్రి పద్మే మనశ్చేన్న లగ్నమ్
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్? ॥8॥

దివ్యమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని వర్షించే దత్తుడనే మేఘము, మధ్య మధ్యలో తన అపూర్వ శాస్త్ర సిద్ధాంతాలనే చురుక్కుమనిపించే మెరుపులుగా సమన్వయం చేస్తోంది. అట్టి సద్గురువైన శ్రీ దత్త దేవుని అందమైన పాద పద్మములయందు, మన మనస్సు నిలుపనట్లయితే ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం? ఏం ప్రయోజనం, మరి ఏం ప్రయోజనం?

# 67. నీరాజనం

శ్రీదత్తదేవునకు నీరాజనం। గురుదత్త దేవునకు నీరాజనం।
ప్రభుదత్త దేవునకు నీరాజనం। నాదత్తదేవునకు నీరాజనం।
నీరాజనం దీప నీరాజనం। నీరాజనం దివ్య నీరాజనం॥
నీమూడు ముఖములకు నీరాజనం। నీ ఆరు నయనాలకు నీరాజనం।
నీ శంఖచక్రములకు నీరాజనం। నీ డమరు త్రిశూలములకు నీరాజనం।
నీ మాలా కమండలములకు నీరాజనం। నీ ఆరు హస్తములకు నీరాజనం।
నీ శ్రుతి శునకములకు నీరాజనం। నీ ధర్మ ధేనువునకు నీరాజనం।
నీ దత్త పాదుకలకు నీరాజనం। నీ పాదపద్మములకు నీరాజనం।
వాణెమ్మ తల్లికి నీరాజనం। లక్ష్మమ్మ తల్లికి నీరాజనం।
గౌరమ్మ తల్లికి నీరాజనం। అనఘమ్మ తల్లికి నీరాజనం।శ్రీదత్తదేవునకు నీరాజనం॥
నీ కాషాయ పటమునకు నీరాజనం। నీ శార్దూల కృత్తికి నీరాజనం।

# 68. శ్రీ సద్గురు దేవ నామావళి

మన సద్గురు దేవులు అష్టమ దత్తావతారులు. శ్రీశ్రీశ్రీ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి గారే శ్రీదత్తస్వామి. శ్రీ సద్గురు దేవనామావళిని పఠించి, సేవించి తరింతుము గాక– **(చిలుకూరు బాలకృష్ణమూర్తి విరచితము)**

1. ఓం శ్రీవేణుగోపాల కృష్ణమూర్తయే నమః
2. ఓం వీరభద్ర హనుమాంబా జ్యేష్ఠపుత్రాయ నమః
3. ఓం కశ్యప వంశజాతాయ నమః
4. ఓం జయకుమారీ నాథాయ నమః
5. ఓం అనసూయాత్రి సుతాయ నమః
6. ఓం భవానీ బాలకృష్ణ దత్తపుత్రాయ నమః
7. ఓం త్రిముఖ షడ్భుజాయ నమః
8. ఓం సాక్షాద్దత్తాయ నమః
9. ఓం భక్తప్రియాయ నమః
10. ఓం భక్త వత్సలాయ నమః
11. ఓం భక్త మార్గప్రదర్శకాయ నమః
12. ఓం భక్త జనసంరక్షకాయ నమః
13. ఓం భక్త రోగాకర్షకాయ నమః
14. ఓం భక్త రక్షణార్థ మహాయుద్ధ సంస్తంభకాయ నమః
15. ఓం జ్ఞానసాగరాయ నమః
16. ఓం జ్ఞానసూర్యాయ నమః
17. ఓం జ్ఞానబోధకాయ నమః
18. ఓం జ్ఞానప్రచారకాయ నమః
19. ఓం జ్ఞాన పరాయణాయ నమః
20. ఓం అనంతానంద దాయకాయ నమః
21. ఓం అనంత దు:ఖాకర్షకాయ నమః
22. ఓం అవధూతాయ నమః
23. ఓం తత్త్వ స్థాపకాయ నమః

24. ఓం విజయపురిన్యస్తపాదాయ నమః
25. ఓం కృష్ణలంకా సంచారాయ నమః
26. ఓం భస్మోపరి కుంకుమోర్ధ్వరేఖాయ నమః
27. ఓం కాషాయ వాససే నమః
28. ఓం శ్వేతాంబరాయ నమః
29. ఓం సదా మందహాసాయ నమః
30. ఓం త్రివర్ణమిళితాయ నమః
31. ఓం మృదుమధురభాషిణే నమః
32. ఓం నిత్య వినయ సంశోభితాయ నమః
33. ఓం అహంకార రహితాయ నమః
34. ఓం అష్టసిద్ధి భూషణాయ నమః
35. ఓం వేదాంత శాస్త్ర స్వరూపాయ నమః
36. ఓం గానప్రియాయ నమః
37. ఓం భజన ప్రియాయ నమః
38. ఓం కమల సుగంధ భరితాయ నమః
39. ఓం విభూతి పరిమళాయ నమః
40. ఓం సమ సమాజస్థాపకాయ నమః
41. ఓం సర్వమత సమన్వయాయ నమః
42. ఓం సర్వగుణ శోభితాయ నమః
43. ఓం మహాశాంతాయ నమః
44. ఓం మాత్సర్య రహితాయ నమః
45. ఓం బ్రహ్మతేజః ప్రదర్శకాయ నమః
46. ఓం విష్ణుచక్ర ప్రదర్శకాయ నమః
47. ఓం ఆత్మలింగ ప్రదర్శకాయ నమః
48. ఓం శ్రీకృష్ణ సాక్షాత్కార ప్రదర్శకాయ నమః
49. ఓం నరసింహ రూపప్రదర్శకాయ నమః

50. ఓం విశ్వరూప ప్రదర్శకాయ నమః
51. ఓం షిర్డిసాయి దర్శనకరాయ నమః
52. ఓం శ్రీదత్తాత్రేయ సంపూర్ణ స్వరూప సందర్శకాయ నమః
53. ఓం ఉన్మత్త పిశాచాకార ధరాయ నమః
54. ఓం సత్యసాయి స్వరూప ప్రదర్శకాయ నమః
55. ఓం వ్యత్యస్త నీలపాద సందర్శకాయ నమః
56. ఓం లలితా సాక్షాత్కార కరాయ నమః
57. ఓం భద్రకాళీ సంభాషణాయ నమః
58. ఓం చిత్రాధర చాలనాయ నమః
59. ఓం చిత్రబాష్పధారా ప్రవర్తకాయ నమః
60. ఓం సదావేద ప్రమాణాయ నమః
61. ఓం సర్వ శాస్త్రసాగరాయ నమః
62. ఓం గోలోక సందర్శకాయ నమః
63. ఓం ఉన్మత్తప్రేమసాగరాయ నమః
64. ఓం శత సంస్కృత గ్రంధకరాయ నమః
65. ఓం వేంకటేశ్వర విశిష్ట వేషాయ నమః
66. ఓం సర్వదేవతా రూపప్రదర్శకాయ నమః
67. ఓం సర్వదేవతా వేషధారిణే నమః
68. ఓం సుగంధ వ్యాపకాయ నమః
69. ఓం కర్పూర గంధదాయ నమః
70. ఓం చంపక పుష్ప సుగంధాయ నమః
71. ఓం చందన గంధాయ నమః
72. ఓం దత్తవేద ప్రదాయ నమః
73. ఓం దత్తగురు భగవద్గీతా ప్రదాయ నమః
74. ఓం దత్తోపనిషత్ కరాయ నమః
75. ఓం కృష్ణ భాగవత కవయే నమః

76. ఓం గోపీగీతా మధుర గానాయ నమః
77. ఓం మహిమ యమునా మూలాయ నమః
78. ఓం భక్తిగంగా గాయకాయ నమః
79. ఓం జ్ఞానసరస్వతీ ప్రదాయ నమః
80. ఓం సూర్యప్రకాశ నిరోధకాయ నమః
81. ఓం గ్రీష్మకాల స్తంభకాయ నమః
82. ఓం అనావృష్టి కాల వర్షప్రదాయ నమః
83. ఓం శివానంద మహారాజ సంస్తుతాయ నమః
84. ఓం భవానీ బాలకృష్ణ సేవితాయ నమః
85. ఓం లక్ష్మీ అజేయ కుమారారాధితాయ నమః
86. ఓం ఫణికుమార హృదయవాసినే నమః
87. ఓం పద్మాగీతార్చితాయ నమః
88. ఓం గాయత్రీ చంద్రశేఖర సేవితాయ నమః
89. ఓం ప్రియాంకా దాస్యప్రియాయ నమః
90. ఓం మానసాస్మరణ సంతుష్టాయ నమః
91. ఓం వసుమతీ భీమశంకర సేవితాయ నమః
92. ఓం రామనాధ గురవే నమః
93. ఓం లక్ష్మణ సాక్షాకృతాయ నమః
94. ఓం భాగ్యా సూర్య సేవితాయ నమః
95. ఓం భాస్కర పూజితాయ నమః
96. ఓం అరుణాకాంత పూజితాయ నమః
97. ఓం రమా సంస్కృతాయ నమః
98. ఓం లావణ్యార్చితాయ నమః
99. ఓం శర్మ సేవితాయ నమః
100. ఓం ప్రసాద సేవితాయ నమః
101. ఓం సత్యనారాయణ సేవితాయ నమః
102. ఓం దేవీ నిఖిల గమ్యాయ నమః
103. ఓం రోహిత స్థిర లక్ష్యాయ నమః

104. ఓం విశ్వమత సంస్థాపకాయ నమః
105. ఓం జ్ఞానమోహినీ రూపధారిణే నమః
106. ఓం మనుష్య తనుమాశ్రితాయ నమః
107. ఓం అనేక లీలా మహిమ ప్రదర్శకాయ నమః
108. ఓం సర్వవిశ్వన్యస్త పాదపద్మాయ నమః
109. ఓం పరిపూర్ణ దత్తావతారాయ నమః
110. ఓం దేవగఢ భవిష్యావతారాయ నమః
111. ఓం భవిష్య కృష్ణసరస్వతీ నామకాయ నమః
112. ఓం కాలడి భవిష్య జన్మనే నమః
113. ఓం భవిష్య శంకర సరస్వతీ నామకాయ నమః
114. ఓం కాశీక్షేత్ర భవిష్యావతారాయ నమః
115. ఓం శ్రీదత్తాత్రేయ సరస్వతీ నామకాయ నమః
116. ఓం అష్టమ దత్తావతారాయ నమః
117. ఓం బ్రహ్మ విష్ణు శివాత్మక శ్రీదత్తాత్రేయ గురుదేవ స్వరూపాయ నమః
118. ఓం శ్రీ జగదీశ్వరాయ నమః
119. ఓం శ్రీ కుటుంబేశ్వరాయ నమః
120. ఓం శ్రీ దేహేశ్వరాయ నమః
121. ఓం శ్రీ ఆత్మేశ్వరాయ నమః
122. ఓం శ్రీ సర్వేశ్వరాయ నమః
123. ఓం శ్రీ సమర్ధ సద్గురు శ్రీదత్త వేణుగోపాల కృష్ణమూర్తయే నమః

*నానావిధ పరిమళ పత్రపుష్పాక్షతాన్ సమర్పయామి.*



మంగళమ్

**శ్రీ వేణుగోపాల కృష్ణాయ వందనమ్**



# స్వామి ఇతర గ్రంధములు

## ఆంగ్లములోని గ్రంథములు

**1.** జ్ఞాన సరస్వతి (32 సంపుటములు)

**2.** భగవాన్ శ్రీ సత్యశాయిబాబా

**3.** కాశీగీత **4.** లక్ష్మణగీత **5.** రోహిత్‌గీత **6.** ఎసెన్స్ ఆఫ్ గీత

**7.** దత్త సందేశాష్టాకమ్ **8.** ఉపదేశామృతమ్ **9.** బ్రహ్మ జ్ఞాన సంహిత

**10.** శ్లోక త్రయీ **11.** మనీషాష్టకమ్ **12.** దత్త వేద సూత్రమ్ (3 సంపుటములు)

**13.** పరబ్రహ్మ సూత్రమ్ **14.** అవతార సూత్రమ్

**15.** పరబ్రహ్మ గీత 16. ఉత్తర పరబ్రహ్మ గీత

## తెలుగు మరియు ఆంగ్ల అనువాదములు

**1.** మహిమ యమున (దత్తస్వామి మహిమలు)

**2.** భక్తిగంగ (2 సంపుటములు)

**3.** సాయి విమర్శ ఖండనము 4. శ్రీదత్తవేదము

**5.** ఉపనయనము 5. శ్రీకృష్ణ భాగవతమ్

6. దత్తాత్రేయమ్ 7. శ్రీదత్తాష్టకమ్

**9.** దత్తోపనిషత్ 9. భజ గురు దత్తమ్

11. బ్రాహ్మణ పురోహితులకు సందేశము

**12.** . శ్రీదత్త గురు భగవద్గీత **13.** గోపీ గీతలు **14.** శ్రీ కృష్ణ భాగవతము

## తెలుగు గ్రంధములు :

1. శ్రీదత్త సూక్తులు **2.** దత్తుని మంచిమాట

*ఈ పుస్తకములు ఈ క్రింది వెబ్‌సైట్‌లో పొందుపరచబడినవి.*

https://www.universal-spirituality.org/downloads.html